Reg. No. M. 2590 January 1932.

# ఆనందబోధిని



# అమృతసంజీవి లేహ్యము అయఃకాంత భస్మము.

అనేకులు భుజించి వారివారి మేహరోగములను పోగొట్టుకొని దేహదారుఢ్యముగలిగి ప్రవర్తించునది.



హిందూదేశమునందు నానా రోగములచే దుఃఖించుచు అధైర్యము చెందిన మనుజులయొక్క వ్యాధులను నివర్తిచేసి ఆరోగ్యమును కలుగజేయుటకై యీ లేహ్య భస్మములను అనేక ద్రవ్య కర్చులతో తయారుచేసి బీదలు మొదలు ఘనవంతులు సహితము భుజించుటకు మా విలువగల ఔషధములను స్వల్పక్రయమునకు విక్రయించు చున్నాము. యీ లేహ్యభస్మములు స్వర్ణరజిత నవరత్న భస్మంబులచేతను, మకరధ్వజ శతస్ఫుట అభ్రక సింధూరములచేతను, అపూర్వ మూలికల చూర్ణంబులచేతను, కస్తూరిమిళితంబులగు పొడులచేతను చేయఁబడిన సిద్ధౌషధము. యీ ఔషధమును సేవించి ఆరోగ్యవంతులగుదురని దేవుని సదా ప్రార్థించుచున్నాము మా లేహ్య భస్మములు సంజీవినంటిది. ఈదివ్యౌషధము వృద్ధ కౌమారదశలయందు ఇంద్రియ నష్టముగలిగినను, ఇంద్రియము పలచనబడినను, దీనిని ఒకమండలము అనగా 48 రోజులు సేవించినచో ఆశ్చర్యము కలుగునట్లుగా శుక్లమునువృద్ధిపరచి యౌవనంవతులుగజేసి సకలసుఖముల ననుభవింప తగినశక్తి నిచ్చును, ఈలేహ్యభస్మములు లోహము, కాంతము, రాతినారభస్మము, అయస్సింధూరము, వంగభస్మం, కుంకుమపూవు, గోరోజనం, పచ్చకర్పూరం, బంగారు, అంబరు, బాదముపప్పు, ప్రత్తిపప్పు, సారపప్పు, పిస్తాపప్పు, అక్రోట్ పప్పు, శీల్‌కూజాపప్పు, దోసవిత్తులు గుమ్మడివిత్తులు, నీరుగొబ్బివిత్తులు, ముల్లంగివిత్తులు, ఉత్తరేణివిత్తులు, పిల్లడుగువిత్తులు, సాలామిస్రి, సఫేత్ మిస్రి, భోజతాళ్ మిస్రి, సురంజాన్, ఆవునెయ్యి, కొండతేనె, ఆవుపాలు మొదలగునవి అన్నియును చేరి శాస్త్రప్రకారము స్త్రీలు, పురుషులు సేవించుటకు వీలగునట్లు తయారుచేసి మిక్కిలి స్వల్పధరకు విక్రయించుచున్నాము. ఈ దివ్యౌషధమును 48 రోజులు సేవించు నెడల యౌవనమునందు కేవల స్త్రీలోలురై యుండుటచేతను, దేహపటుత్వము సత్తువలేనివారై జీర్ణశక్తిలేక బలముడిగి జ్ఞాశక్తిలేక సంభోగవాంఛ బొత్తిగా లేనివారల దుఃఖమునుపోగొట్టి శుక్లమునువృద్ధిపరచి యౌవనవంతులుగ చేయుటయందు ప్రసిద్ధికెక్కినది.

ఈ ఔషధము నపుంసకత్వము, త్వరిత స్ఖలనము, స్వప్నస్ఖలనము, లింగముయొక్క అశక్తతనుపోగొట్టి నరములకు బలమిచ్చును, దేహమునకు తేజస్సు కలిగించును, ఈ లేహ్యభస్మములు ఉష్ణవాయువు, పార్శ్వవాయువు, పైత్యమైకం, నోటనీరూరుట, బసరుబడుట, తలత్రిప్పట రొమ్మునొప్పి, కాళ్లుచేతులుపోట్లు, మేహకాక, మేహతెలుపు, దగ్గు, ముఖవాతము, బహుమూత్రం కామిల, కాళ్లుచేతులు అశక్తి మొదలైనవి నివర్తించి ధాతువునుగట్టిపరచి సౌఖ్యమును కలుగచేయును. ఈ ఔషధమును వ్యాధిగల వారే సేవింప వలెనని లేదు, మంచి సౌఖ్యముగలవారు కూడ సేవింపవచ్చును. వీటిచే సంపూర్ణధాతు వృద్ధికలిగి సంభోగ సుఖములను అనుభవించుట యందు చెప్పనలవికాని ఆనందమును పొందించును.

ఈ ఔషధము శుక్లస్రావము, సోమరితనం, మందబుద్ధి, అశక్తి, చిరకాలముగనుండు క్లేశ, నొప్పులు, సుఖసంకటములు నివర్తియై శరీరమునకు బలమును, ఆరోగ్యమును, దీర్ఘాలోచన ఇంద్రియ పుష్టి, వాక్చాతుర్యము, ముఖవర్చస్సు కలిగించును.

ఈ కాలమునందు పురుషులు స్త్రీలు యౌవనకాలములో మితిమీరిన ప్రపంచసుఖములలో మునిగి వ్యాధులవల్ల అనేకమంది సంతానహీనులగుచున్నారు. అట్టివారలు మా లేహ్యభస్మములను సేవించిన చీమువంటి ద్రవమునుబట్టి సమస్తమైన అంటువ్యాధులనుఖండించి సంతానమునువడసి సంతోషించుచుందురు.

48 రోజులు 1-మండలమునకువచ్చు అమృత సంజీవిలేహ్యము అయఃకాంతభస్మము.
వి. పి. చార్జితో సహా వెల 4-0-0

24 రోజులు $\frac{1}{2}$ మండలమునకువచ్చు అమృత సంజీవిలేహ్యము అయఃకాంత భస్మము
వి. పి. చార్జితో సహా వెల 2-2-0

విలాసము.—లేహ్యం డిపో, నెం. 44, నంబులైయార్ వీధి, సౌకారుపేట, మదరాసు.


"ద్రాజెలా డ్రైమన్డు" నగలు
చూచి వజ్రములని భ్రమించుచున్నారు.
సవరప్పు బంగారుకు పూచీ.
క్యాటలాగ ఉచితము.
వెనవేలు ఖర్చగుచున్నది.
మాయరాళ్లనుకొని మోసపోకుడు.
S. BRAHMA.
పి. గోపాలస్వామినాయుడు & సన్స్
పరంగిమలై పోష్టు. (మద్రాస్.)

ఇక హార్మోనియమును వాయించుట బహు సులభము!

# హార్మోనియానుభవ సంగీతరత్నము.



ఇయ్యది యుపాధ్యాయుడు లేకనే స్వయముగా నెల్లరు నీవాద్యము వాయింప నేర్చుకొనుటకు వలయు పెక్కు సులభ మార్గములను విశదీకరించి బోధించుటలో నద్వితీయమైనదని చెప్పుట యతిశయోక్తికాదు. ఇందు సప్తస్వరములు వాటి యంతరభేదములు, తాళములు వాటిలోని భేదములు, చక్కగా వివరించి విద్యార్థులకు ఒక్కమారు చదివిన మాత్రముననే బాగుగ గ్రహించుకొనుటకు వీలైయుండునటుల వ్రాయబడియున్నవి. మేళకర్తలగు ప్రధానరాగములు, ఆరాగములలో ప్రతిదానికిని వచ్చెడి స్వరముల వివరణములు, మేళకర్త రాగములనుండి యుద్భవిల్లిన పెక్కు జన్యరాగములు, ఆరాగములలో ప్రతిరాగమందలి స్వరములు, ఇవి యెంతయు విపులముగా వివరించి పాఠకులకు దేటతెల్లమై తెలియునటుల ప్రదర్శింపఁబడియున్నవి. విశేషముగా ప్రజానురంజనమైయుండు పెక్కు ద్రవిడాంధ్ర సంస్కృతభాషా కీర్తనములు స్వరములతోఁ గూడ నిందు జేర్పబడియున్నవి. ఇంకయు నెన్నియో యపూర్వములును, పాఠకుల కావశ్యకములు నగువిషయము లిందు వ్రాయబడియున్నవి. అవన్నియు నిందు వివరించి వ్రాయబూనిన నదియు నొక గ్రంథమగును. ఇట్టిసమగ్రమును, సంగ్రహమును నగు సంగీతగ్రంథము మరియొకటుండబోదు. గ్రంథమును చూచినవారికి దీనిప్రాశస్త్యము దెలియకపోదు. వెంటనే యీగ్రంథము దెప్పించుకొనుడు.

దీని వెల రూ. 1—0—0 మాత్రమే. తపాలా ఖర్చు ప్రత్యేకము.

| | | రూ. | అ. | పై. |
|---|---|---|---|---|
| సతీపతి కుతూహల రహస్యములు | ... ... | 2 | 0 | 0 |
| మతివంచన దీపిక | ... ... ... ... | 1 | 4 | 0 |
| ఆనంద అఙ్గ భాషాబోధిని | ... ... ... | 2 | 0 | 0 |
| కుటుంబవినోద కథలు | ... ... ... ... | 1 | 8 | 0 |
| సకల సర్వగుణ అదృష్టదీపిక (1,2 భాగములు జేర్చి) | ... | 1 | 8 | 0 |
| మహాపతివ్రతల కథలు | ... ... ... ... | 0 | 8 | 0 |

కరుణానిధి డిపో, 1/6 వెంకటేశమేస్త్రీవీధి, మదరాసు.

శ్రీ

# ఆనందబోధిని

సర్వవిషయముల చర్చఁజేయు మాసపత్రిక.

వినఁదగు నెవ్వరు సెప్పిన వినినంతనె వేగపడక వివరింపఁదగున్ ।
కని కల్ల నిజము దెలిసిన మనుజుఁడెపో నీతిపరుఁడు ॥

| సంపుటము ౨ Vol. 2. | ౧౯౩౨-వ సం॥ జనవరి ౧-వ తేది, మదరాసు. Madras—1st January 1932. | సంచిక ౮ No. 8. |
|---|---|---|


## రైతులమీద 'పిల్లల పిడుగు'

భారతదేశమం దన్నిప్రాంతములందలి రైతులును అపరిమితమగు యిడుములను గుందుచున్నారు. కొన్ని ప్రాంతములలో వరుసగ వర్షములు మొగగొట్టుటచే పాపము రైతు కుటుంబములు పన్నులు చెల్లింపలేకుండుటయేగాక తినుటకేనియు లేకుండ మలమల మాడిపోవుచున్నవి. ఇట్టి పరిస్థితులు సంయుక్తపరగణాల రైతులను పట్టి పేల్చివేయుచున్నవి. వర్షాధిక్యతవలన తమిళనాడునందలి కొన్ని ఫలవంతమగు భాగములు సిద్ధాన్నములను గోలుపోయినవి. ఆంధ్రరాష్ట్రమందలి కొన్నిభాగములు వర్షాధిక్యతచే నాశనమైనవి. కొన్ని ప్రాంతములలో వర్షము లసలే మొగగొట్టుటచే పంటలే పండలేదు. ఇట్టి పరిస్థితులలో ప్రపంచము నావరించిన ఆర్థికదురవస్థయొక్క ఫలితముగ ధరలు పూర్తిగ పడిపోయినవి. అందువలన తెనుగు రైతులను ఋణలోకప్రక్క, పన్నులోకప్రక్క, కుటుంబఖర్చు లింకొకప్రక్కను పట్టుక పీల్చివేయుచున్నవి. ఈసమయముననే రైతుసోదరుల పాలిట 'పిల్లల పిడుగు'వలె నీ రీసెటిల్మెంటు సమస్య వచ్చినది. దీని యాకారమును చూచి రైతుబిడ్డలు యీ సమయమున నేమి చేయుటయా యని తహతహ లాడుచున్నారు. రైతులకు నిజముగ అవకాశమున్నచో వారలు పన్నులను చెల్లించుట కెట్టియాటంకము నుండదని మాదృఢతర విశ్వాసము. అందువలన అనేక గ్రామములందు రైతులు సమావేశమై యీ యార్థికసందిగ్ధ పరిస్థితులందు రీసెటిల్మెంటు సమస్యగురించి తలంచునెడల భరింప కష్టమగును. గాన కొంతవర కాలోచింపవలసినదిగ ప్రభుత్వమునకు విన్నవించుకొనిరి. శాసనసభలో

కూడ ప్రస్తుతము రీసెటిల్మెంటు అధికపు పన్నులవిషయము కొంతవరకు నిలుపవలె నని తీర్మానింపబడినది. రైతులు కొంచము మేలుకలుగునని ఆశగొనిరి. అనంతరము ఆరోగ్యస్వామి విచారణసంఘము, పిమ్మట హాల్డ్సువర్తు విచారణసంఘము కృష్ణా, గోదావరి జిల్లాల పరిస్థితులగురించి నివేదికలు తయారుచేసినవి. రెండు నివేదికలలో ప్రభుత్వమువారు ఆరోగ్యస్వామి కమిటీ నివేదికను అంగీకరింపక హాల్డ్సువర్తు కమిటీనివేదికను మాత్రమే గమనించెదమని ప్రభుత్వము ప్రకటించెను. ఐనను రైతులు ఆసవిడువలేదు. గవర్నరుగారు విశాఖపట్నము వెళ్ళుచున్నామనగ రైతులు తమ ప్రతినిధుల నంపియుండిరి. తరువాత రివిన్యూసభ్యుడు ఆయాప్రాంతములలో సంచార మొనరించెను. ఆయా సమయములందు రైతుల కనుకూలముగనే యీసమస్యను పరిష్కరింపబడుననికూడ హామీ యొసగబడెను.

కడకు యీ యాసలన్నియు నిరాశలాయెను. ప్రభుత్వము తమయొక్క నిశ్చితాభిప్రాయము వెలిబుచ్చెను. అధికపు పన్ను రానున్న ఫసలీనుండియే వసూలు చేయబడునని ప్రకటింపబడియెను. రైతుల కేమియు చేయుటకును తోచకున్నయది. ధనమున్నయెడల రైతులు పన్నులు చెల్లింపగలరను నమ్మకము ప్రభుత్వమునకు స్వానుభావమునుబట్టియే తెలిసి యుండవలయును.

ఇప్పటికేనియు ప్రభుత్వము ప్రజల యిక్కట్టులను గమనించుట కవకాశము కలదని మానమ్మకము. రైతులు చాల అవస్థలుపడుచుండుట నిజము. ప్రజలకొఱకున్న ప్రభుత్వము వారికి సరియగు సహాయమొనరిరిచుట విధి.

---

## మిర్చి-మసాలా—

(ప్రపంచవీక్షణ.)

---

మదరాసు స్వదేశీ ప్రదర్శనము:—స్వదేశీ తత్వము, ఉద్యమము భారతదేశమున విరివిగ వ్యాప్తినందవలసి యున్నది. అందులకు స్వదేశీవస్తు ప్రదర్శనము లెంతయు అవసరము. ఈ విషయమున మదరాసునందలి మహాజనసభ ప్రయత్నించుచున్నందుల కెంతయు సంతసించుచుంటిమి గాని ప్రదర్శనము ప్రారంభింపబడిన యనంతరము మాత్రము మా యాశయముల కనుకూలమగు వాతావరణము

కానుపించలేదు. ఈ ప్రదర్శనమందు విదేశీ మోటారు కంపెనీలకుకూడ అవకాశ మియ్య ఆదియందు తలంపబడినదికాని అనంతరము యీనగరమునగల ప్రతి కూల పక్షీయులకు బెదరి ప్రదర్శన కార్యనిర్వాహకు లాపనినుండి విరమించియు న్నారు. అనంతరము యీ ప్రదర్శనము ఒక వ్యాపారపద్ధతిని ధనార్జనోద్దేశముతో యేర్పాటు చేయబడినటులు కానుపించుచున్నది. గృహపరిశ్రమలకు యెక్కువ ప్రాముఖ్యత యొసంగబడవలసియుండగ వాటి కెట్టి యవకాశముగాని యిం దొసంగబడి యుండలేదు. అందువలన ప్రచారకపక్ష మీ ప్రదర్శనమందు లోపించియున్నది. ఈప్రదర్శనమును కాంగ్రెసు భవనములో సాగించుటవలన ప్రదర్శనము కాంగ్రెసు యాజమాన్యమున సాగుచున్నరని ప్రజాసమూహములు అపోహపడుచున్నవి. ఇంకమీద నిట్టి ప్రదర్శనములను యేర్పాటుచేయువారు ప్రచారకదృష్టి నెక్కువగలిగి వర్తింపవలసినదిగ మేము హెచ్చరించుచున్నాము.

**ప్రస్తుత రాజకీయ కోలాహలము:—** వరుసవెంబడి కాంగ్రెస్ నాయకులు బంధీ గావింపబడుచున్నారను వార్తలను దినదినము గాంచుచున్న భారతీయ ప్రజా సమూహములు యేమియుతోచకుండ కలతపడుచున్నారు. నిజముగ శాంతి వాతావరణము ఆర్థిక కల్లోలసమయమున వ్యాపించియుండుటకు నాయకులే కారణమని మాయభిప్రాయము. అంతేగాక యీ యెరెస్టులు గాంధీ యిర్విన్ సంధి కెంతమాత్రమును అనుకూలముగ లేవు. సమాధానపత్రముత్రోసి రాజన బడని యీసమయమున ప్రభుత్వమిట్లు వర్తించు టెంతమాత్రమును బాగుగ లేదు. ఒకప్రక్క నాయకుల యెరెస్టులు, వేరొకప్రక్క ఆర్డినెన్సుల వర్షము కురియిం చుచు దేశమునగల అశాంతికితోడు మరింతయెక్కువ అశాంతిని కలిగించు టెంతమాత్రమును రాజకీయ వైశద్యమును వెల్లడిచేయుటలేదు.

**కార్పొరేషను పాఠశాలలు; హిందీపఠనము:—** నేడుకాకున్న రేపైనను హిందీభాష భారత దేశముయొక్క రాజకీయభాషయగుట నిక్కువము. అట్టి యెడనున ప్రతి విద్యా సంస్థయు ఆభాషను బాలబాలికలకు కరపుట భవిష్యదవలోకనము కలిగి వర్తిం చుట కాగలదు. తిరువాన్కూరు సంస్థానమందు హిందీభాష ప్రాథమిక పాఠ శాలలందు కరపబడుచున్నది. హిందీభాషను మదరాసు పురపాలకసంఘు యాజ మాన్యమున నిర్వహింపబడుచున్న పాఠశాలలందు ప్రవేశపెట్టుటకు పుర

పాలక సంఘసభ్యులు తీర్మానించియుండు టెంతయు సంతసము గొలుపుచున్నది. హిందీభాష కష్టమని యిదివరలో కొందరు వాదించుచుండిరి. కాని ఆంగ్లభాష కన్న హిందీభాషయే సులభమనియు భారతీయులకు సమీపమనియు వీరలు గమనింపకుండుట శోచనీయము. మదరాసు పురపాలక సంఘనిర్ణయమునకు ప్రభుత్వ విద్యాశాఖానుమతినిచ్చినను యియ్యకుండినను రాష్ట్రమందలి యితర పురపాలక సంఘము లనుసరించుటకు దారిచూపియున్నది. కాన ఆయా పురపాలక సంఘములు దీనిని గమనించి వ్యవహరింతురుగాక.

ఆంధ్ర సత్యాగ్రహులు—తప్పుడు అంకెలు:—గత శాసనోల్లంఘనోద్యమమందు పాల్గొనిన ఆంధ్రులసంఖ్య 2878 మందిగ యిటీవల ప్రకటింపబడుటను తిలకించిన ప్రతి యాంధ్రుడును ఆ[illegible]మందక మానడు. ఆంధ్రదేశమందు ఆదియందు లవణ సత్యాగ్రహము ప్రారంభింప బడినదనగనే సుమారు మూడు వేలమంది బందీగావింపబడిరి. ఆయొక్క వత్సరకాలములో సుమారు 5000 మంది ఆంధ్ర సత్యాగ్రహులు బందీగావింపబడియుందురని నొక్కివక్కాణింపగలము. ఆంధ్రులు సత్యాగ్రహోద్యమమునకు వెంటనే దిగియుండిరని చెప్పుచు అధమము వారలను గాంచియేనియు ఉద్యమములోనికి దిగవలసినదిగ మాసముల తరబడి ద్రావిడ జిల్లాలయందు ప్రబోధము గావింపబడియున్న సంగతి లోకమెరుంగును. ఆంధ్రుల సంఖ్యగురించిన తప్పుడువివరముల నొక అరవ కాంగ్రెస్ సోదరుడు అఖిల భారతసభ కిచ్చెననియు వాటినే ఆసభికులు గైకొనియుండిరనియు వినవచ్చుచున్నది. ఇదియే వాస్తవమైనయెడల యెంతయు నింద్యము. ఇంకముందేనియు ఒక రాష్ట్రముగురించి యింకొక రాష్ట్రీయు లీవిధమున తప్పుడు లెక్కల నియ్యకుందురుగాక యని హెచ్చరించుచున్నారము.

భారతవైద్య కళాశాలపైన దాడి:—భారత వైద్యకళాశాల (School of Indian Medicine) పైన మదరాసునందలి ఆయుర్వేదవైద్యులు ఒక్కుమ్మడి లంఘింపతలంపడియుండుట హాస్యాస్పదము. భారత వైద్యాలయములో ఆయుర్వేదముతప్ప, వేరెద్దియు చెప్పబడరాదనియు, ప్రస్తుతమందుగల ఉపాధ్యాయులందరును పూర్తిగ ఆయుర్వేద పరిచయులై ఆ విధానముమీదనే యాధారపడినవారు కారనియు నీ కారణమున యీసంస్థ భారతీయ వైద్యాలయమను నామమును వహింప

జాలదనియు యీ పండితబృందము ఒక్కమ్మడి గంతులు వేయుచున్నది. నాడు జరిగిన సమావేశమందు జరిగిన కార్యక్రమము ఉపన్యాసములు మున్నగువాటిని పూర్తిగ అనుసరించియుండిన మాకు పాఠశాలయొక్క కార్యక్రమమునెడ చింతకన్న వీరల కుద్యోగములమీద చింత యెక్కువయున్నయట్లు కానుపించినది. కాకున్న భారత వైద్యాలయమందుఒక్క ఆయుర్వేదమే చెప్పబడవలయునని వీరేల పట్టుబట్టెదరు? ఈరాష్ట్రమున ఆయుర్వేద, సిద్ధ, యూనానీ వైద్యవిధానములు వాడుకలోనగలవు. ఆ మూటికిని భారత వైద్యాలయమందు ప్రాముఖ్యత యొసంగబడుచున్నది. భారత వైద్యాలయములోన సంస్కరింపబడవలసిన యంశములెన్నేని గలవనుట సత్యము. ఆ సంస్కారమునకుగాను ఆందోళన సలుపుట యుత్తమముకాని ఆ సంస్థనే పూర్తిగ తృణీకరించి ఉన్నది యూడగొట్టుకొనుట యంతటి యవివేకత వేరొకటి యుండబోదు.

గాంధీ మహాత్మునకు సుస్వాగతము:—భారతదేశ సమస్యను ప్రపంచమంతటను వ్యాప్తిగావింపగలిగిన శ్రీ గాంధీమహాత్ముడు సుఖముగ స్వదేశమునకు తిరిగివచ్చి యున్నాడు. గాంధీమహాత్ముడు విదేశములకేగి ద్వితీయ చక్రగోష్ఠియందు చేయగలిగిన దేమియును లేదు. కాని ముందుముందు సాగనున్న కార్యక్రమమున కవసరమగు పరిస్థితులుమాత్ర మీ ప్రయాణమువలన యేర్పడినవని మానమ్మకము. మాటలాడుటలోనను తాంత్రిక వర్తనమునందును బ్రిటిషువారిని మించిన జాతి యింకొకటి యెచ్చటనుగాని లేదని యిందువలన విశదమైనది. అట్టిపరిస్థితులలో గాంధీమహాత్ముడేగినను చక్రగోష్ఠిలో జరుగగల దేమియుండును? ఈ ద్వితీయచక్రగోష్ఠియందు కాంగ్రెస్ ప్రతినిధి పాల్గొనుటతో భారతదేశ స్వాతంత్ర్యము విషయమున బ్రిటిషువారి కెట్టి సంకుచితాభిప్రాయమున్నదియో లోకమునకు విశదముగ తెలిసినది. భారతీయులలో అత్యున్నత రాజకీయవేత్తలు కలరను సత్యమును లోకమునకు చాటగలిగితిమి. ఒకప్రక్క ఆర్డినెన్సులు, మరియొకప్రక్క నాయకుల ఎరెస్టులు, యింకొకప్రక్క పన్నుల వసూలునకై తీవ్రచర్యలు, సాగుచున్న సమయమున గాంధీమహాత్ముడు తిరిగి భారతదేశమున కాలిడినాడు. గాంధీమహాత్ముడు భారతీయులను త్వరితపడవలదనియు శాంతమువహించి శాంతిసమరమునకు సర్వమును సిద్ధముచేసికొని యుండవలసినదనియు హెచ్చరించుచున్నాడు కనుక భారతీయులు ముందుజరుగనున్న రాజకీయాంశలను జాగరూకతతో గమనింతురుగాక.



భారతీయ కీర్తిచంద్రికలను దిగంత
ములవరకు వ్యాప్తిగావించ
గలిగిన మహత్తర
దివ్య వ్యక్తి
యగు

బాపుజీ !

నీ కిదే స్వాగతము.

బాలరోగములు.

# అజీర్తి విరేచనములు, జిగట విరేచనములు.

(డాక్టర్. ఎస్. శేషగిరిరావు, ఎల్. ఐ. ఎం.)

**అజీర్తివిరేచనములకు:**—సాంబ్రాణిచెట్టు ఆకుల రసమునిచ్చుచో బిడ్డలకు సంభవించు అరకవిరేచనములు లేక అజీర్తివిరేచనములు కట్టును.

కొడిశపాల కషాయమును ప్రాతఃకాలమందే బిడ్డల కియ్యవలెను.

మారేడు వ్రేళ్ళకషాయముగాచి అందు కలకండ, పేలాలు కలిపి బిడ్డల కిచ్చుచో మంచిగుణము కలుగును.

మఱ్ఱియూడను బియ్యపుకడుగుతో నూరి త్రాగించుచో అతిసారము నశించును.

ఇరువదిమొదలు నలువది గ్రేయినులవరకు బూరుగు జిగురునిచ్చుచో అతిసారము కట్టును.

నేరేడుచెక్క రసమును మేకపాలతో కలిపియిచ్చుచో అరకవిరేచనములు కట్టును.

జామిచెక్కరసము తీవ్రమగు అతిసారములమీద పనిచేయును. అర ఔన్సు జామచెక్కను ఆరు ఔన్సుల నీళ్ళలోవేసి సగమువరకు మరుగనిచ్చి, తడవకు ఒక చెంచావంతున దినమునకు మూడునాలుగుమారు లిచ్చుచో తీవ్రరూపము దాల్చిన అతిసారములు కట్టును.

దోరముగ్గిన మారేడుకాయను మధ్యగకోసి యెండించిన ఆ పదార్థము తరుచు అరకవిరేచనములను జిగటవిరేచనములను తొలగించుట కుపయోగింపబడుచున్నది.

వాముర్రసము బిడ్డల అజీర్ణమును నీళ్ళవిరేచనములను కట్టును.

సుగంధపాల కషాయములో పాలు కొలదిగ పంచదార కలిపియిచ్చుచో చాల మంచిచేయును.

నేలవెలగచెట్టు ఆకురసము బిడ్డల అజీర్ణవిరేచనములు కట్టును.

మండూకబ్రహ్మి ఆకును వెచ్చజేసి మెంతులువేసి చేసిన తేలికకషాయము బిడ్డల విరేచనముల కట్టును.

రెడ్డివారినానుబాలుచెట్టు చూర్ణము విరేచనములు కట్టును.

రేవలచిన్ని (మోతాదు 6-10 గోధుమగింజలయెత్తు) బిడ్డలకు పండ్లువచ్చునప్పుడు అగువిరేచనముల కట్టును.

పల్విస్ మెగ్నీసియా ఎట్ బిస్మత్:—మెగ్నీసియం కార్బొనేట్ 1-గ్రెయిను, బిస్మత్ సబ్‌నైట్రేట్ 1½-గ్రెయిను, రూబర్బు పౌడరు 1-గ్రెయిను, ఇట్లుచేర్చి రోజుకు 3 పూటలు యిచ్చేది.

వసకొమ్ము కొద్దిగ దీపనుమీద కాల్చి చనుబాలలో అరగదీసి పోసిన నీళ్ళవిరేచనములు నయమగును.

స్ఫోటకము పొంగు యీవ్యాధులు తగిలిన బిడ్డలకు అయ్యేడు జిగటవిరేచనములు, రక్తవిరేచనములు వీనికి వేపజిగురుపాలు, నల్లమందు పాతికపాలు నూరి మాత్రలుచేసి పూటకొకటిచొప్పున యిచ్చిన నయమగును. (చిన్నబిడ్డలకిచ్చు ఒకమాత్రలో నల్లమందు చోడిగింజంతకంటె అధికముగనుండకుండ కలుపవలెను. వయస్సును బట్టినల్లమందుపాలు కలుపవలెను.)

మంగుస్తాన్ తీవ్రమగు అతిసారముల నాపగలదు. మంగుస్థాన్ యొక్క పైపొరను నీటిలోవేసి మరగనిచ్చి అందు పంచదారకలిపి కొంచము చిక్కగకాచి బాధపడు బాలున కియ్యవలెను.

పిల్లల జిగటవిరేచనముల నాపుటలో గుగ్గిలము చాలపేరు వడసినది. 20-గ్రెయినుల గుగ్గిలము 20-గ్రెయినుల పంచదారలో కలిపియిచ్చుచో జిగటవిరేచనములు కట్టును.

# త గు వు

(శ్రీ శనివారపు సుబ్బారావు.)

ఓపల్లెటూళ్ళో నాలుగు కుటుంబాల్లోనిపిల్లలు అక్కడికి ఓపదిమైళ్ళలోనుండే ఓబస్తీలో ఇంగ్లీషు చదువుకొంటున్నారు. అపుడపుడు ఈచదువుకొంటూవుండే వాళ్ళద్వారానే వాళ్ళింట్లో పెద్దాళ్ళు బట్టలు తెప్పించుకోవడం మామూలుంది.

అట్లతద్దిపండక్కి ఈకుర్రాళ్ళు వాళ్ళపెద్దవాళ్ళు పురమాయించిన ప్రకారం తళుకుబెళుకులతో నుండే జపాను సిల్కుతానులు, గ్లాసుకోతాను, అద్దకంచీటీలు కొనుక్కొచ్చారు. తద్దిపండక్కి ఈగుడ్డలతో వాళ్ళింటో ఆడపిల్లలకి జాకెట్లు, పరికిణీలు కుట్టించారు. వాళ్ళల్లో నర్సమ్మ అనే ఓయింటివారిపదేళ్ళపిల్ల, చంద్రమ్మను రెండో ఇంటివారి తొమ్మిదేళ్ళపిల్ల కలసి ఎదురుగుమ్మాలిళ్లు అవడంచేత ఆడుకొంటూ ఉండేవారు.

తద్దిరోజుమధ్యాహ్నము ఈఇద్దరిపిల్లలు కొత్తబట్టలు కట్టుకొని ఇంకా మరి కొంతమంది పిల్లలతో కలసి దాకుడుమూచీల ఆట నడివీధిమొగలో ఆడుకొంటున్నారు. నర్సమ్మను మంగమ్మ మంచినీళ్ళనూతికి ఆదారినె, వెడుతూవుంటే నర్సమ్మ చూచి తల్లివెనకాలేబడింది. సూదిలోదారంఅల్లా నర్సమ్మతోపాటే చంద్రమ్మ కూడా ఉంది. ఆనూతికివెళ్లేదారినున్న పల్లంలో అంతకు రెండురోజులక్రితం కురిసిన వర్షపునీరు నిల్చివుంది. అందులోనుంచి నడవడంలో చంద్రమ్మ తన పరికిణీతడవకుండా జాగ్రత్తగా పట్టుకొని ఎత్తెత్తి అడుగులేస్తూ నడుస్తోంది. అడుగులెత్తి వేయడంవల్ల ఆమురికినీళ్ళు ముందునడుస్తున్న నర్సమ్మ పరికిణీపైకి చిందిపడ్డాయి. చంద్రమ్మ వెనకనున్న మంగమ్మచూచి కూతురు బట్టబురదయిందని పేడపిడకను చరిచినట్టుగా ఓదెబ్బను చంద్రమ్మ వీపుమీదేసింది. ఆదెబ్బతో చంద్రమ్మ ముందుకు తుళ్ళిపడి ఏడుస్తూలేచి ఇంటికి ఆరాగంతోనేవెళ్ళింది. ఏడుస్తూవచ్చినపిల్లని తల్లి బుచ్చమ్మ చూచి ఎందు కేడుస్తూవచ్చావన్ని సంగతంతా బుజ్జగించి కనుక్కొంది. మంగమ్మ నీళ్ళట్టుకొని ఎపుడొస్తుందో అని వీధిగుమ్మంలోనే కనిపెట్టుకొని కూర్చొంది. మంగమ్మను చూచిచూడడంతోనే మా అమ్మాయిని చంటిపిల్లను చేసి కొట్టుతావా అని రయ్యిమని లేచింది. మంగమ్మ నీళ్ళబిందెను ఇంటిలోదింపి ఏమటంటూ వీధిలోనికి వచ్చింది. ఇద్దరూ నోటికొచ్చినట్లల్లా తిట్టుకొంటూ చేతులు బార్లచాచుకొంటూ

ఒకరి ఎత్తిపోతలొకరు పోసుకొంటున్నారు. ఈకేకలతో అక్కడికి దగ్గరగానున్న వీధి అరుగుమీద పేకాడుకొంటూ ఉన్న ఆ ఇళ్ళ మొగాళ్ళు, చుట్టుపట్ల ఆడాళ్ళు పోగయ్యారు. అగ్నిహోత్రుడికి గాలిసహాయమైనట్లు ఆడాళ్ళతోపాటే ఆ ఇళ్ళ మొగాళ్ళుకూడా ఒకళ్ళకొకళ్ళు కలిశారు.

నర్సమ్మ, చంద్రమ్మకలసి బుచ్చమ్మ యింటివీధి అరుగుమీదే చింతగింజలాడుకోవడం ఓముసలమ్మచూచింది. ఆముసలమ్మ ఆదెబ్బలాడుకొనే గుంపుదగ్గరకెళ్ళి వాళ్ళకి అరుగుమీద చింతగింజలాడుకునే పిల్లలిద్దరిని చూపిస్తూ పిళ్ళిద్దరికోసమేనా పెద్దాళ్ళంతా తగువులాడుకొంటున్నారండి. ఆడుకొంటున్న ఆఇద్దరి పిల్లలను చూచి ఎవరిమట్టుకు వారే సిగ్గుపడి పిల్లల్ని దేవుడుతో సమానం అంటారు, ఇందుకే కామోసనుకుంటూ ఎక్కడివారక్కడికి వెళ్ళిపోయారు. (పల్లెటూరికథలు.)

# కొండపైన గుండ్లు ప్రేలినవి.

(శ్రీ ఎస్. శేషాచలముగారు ముదిగుబ్బనుండి యిట్లు వ్రాయుచున్నారు.)

కదిరి తాలూకాలో "దొరగల్లు" అను చిన్న గ్రామమొకటిగలదు ఆగ్రామమునకు సుమారు ½ మైలుదూరమున ఒక చిన్నకొండగలదు. పై 22-10-31 తేదీన దొరగల్లు గ్రామపశులకాపరులు ఆగ్రామపశువులను మేపుటకు ఆకొండకు పోయియుండిరి. అట్టిసమయమందు ఒకచెట్టుదాపున మేదరి వెదురుబ్రద్దలచే అల్లబడిన ఒకబుట్ట ఒకనికి కాన్పింప అందేమున్నదియో చూతమని ఆబుట్టను విప్ప అందులో టెంకాయపరిమాణముగల మూడు గుండ్లు కాన్పించెనట.

ఆగుండ్లు చూడగనే వాడాశ్చర్యమంది తన తోడివారందరిని పిలచి వారుసమీపించగనే యీగుండ్లెంత బాగున్నవో చూడుడని ఒకగుండు వారిచెంతకు వైవగా "ఢాం" అని ప్రేలినది. అది ప్రేలిన 1-2 నిమిషములకు బుట్టలోనున్న మిగత రెండుగుండ్లును ప్రేలినవి. ఆ ప్రేలినశబ్దము దొరగల్లుగ్రామమునకు 6 మైళ్ళ దూరమునందున్న ముదిగుబ్బ ఆమ గ్రామమునకు స్పష్టము వినవచ్చినది.

ఆగుండ్లు అకస్మాత్తుగా ప్రేలుటవలన అచ్చటనున్న మనుష్యులలో ఒకనికి మోకాళ్ళనుండి పాదమువరకును తుంటైనది ఆమనుష్యుని రెండు పాదములుగాని అందుకు సంబంధించిన మాంస కండరములుగాని నేటికిని ఆప్రాంతమున గానరావయ్యెను.

ఒక స్త్రీకి వక్షస్థలము చీల్చివేసినది. మరియొకనికి ముక్కుసమీపమున గాయపడి తల బ్రద్దలైనది. మిగిలిన 8 మందికి కొద్దిగా గాయములేర్పడినవి పై గాయస్థులైన 11 మందిని కదిరి గౌర్నమెంటు ఆస్పత్రిలో చేర్చబడిరి. అచ్చటనున్న డాక్టర్ గారు వీరివిషయమై చాలా ప్రయాసబడుచున్నారని తెలియుచున్నది.

మనుష్య సంచారములేని ఆనిర్జర స్థలమునకు అకస్మాత్తుగా ఆగుండ్లు రాగలిగినందుకు జనులాశ్చర్యము నొందుచున్నారు.

(ఈవార్త చాల ప్రాతబడినను యెక్కడను వచ్చియుండని కారణమున ప్రకటింపబడినది. సం॥)

# రెండు బ్రాందీసీసాల కొకభార్య.

(ఆటవికుల 'మారకపు పద్ధతులు'.)

ప్రపంచమందలి ఆర్థిక పరిస్థితులు పూర్తిగ తలక్రిందులైన యప్పు డనేక మేధావంతు లనేక యుపాయములను సూచించి క్లిష్టపరిస్థితులను తొలగింప బ్రయత్నించిరి. అందులో వస్తుచయములమార్పు ఒక్కసలహాయై యున్నది.

వస్తువుల మార్పుయనునది యిదివరలో ప్రపంచమం దన్నిభాగములందును వాడుకయం దుండెడిది. నేటికికూడ ఆఫ్రికా, సోలమన్ దీవులు మున్నగు కొన్ని ప్రాంతములందు వస్తువుల మారకము వాడుకయందున్నది. అమెరికా యందలి కొన్నికొన్ని ప్రాంతములందు వైద్యులు తాము గావించెడి చికిత్సలకగు మందుఖర్చులకుగాను, కోళ్ళను, గ్రుడ్లను తీసికొనుచున్నారని యిటీవలనే పాఠకుల కెరుకపరుపబడినది.

ప్రజ్ఞావంతులీ వస్తువుల మారకపు విషయముగురించి ఆలోచింప మొదలిడినది మొదలు యిదివరలోగల వింతవింత మారకపు వివరములు బయటబడినవి.

## బ్రాందీ సీసాలకు భార్య.

ఆస్ట్రేలియాకు సమీపమునగల న్యూగినియాచెంత సాలమన్ దీవులుకలవు. ఆదీవులందు నేటికిని వస్తువుల మారకము వాడుకలోనగలదు. ఆదియందు కుక్ అను నావికాధికారి ఈదీవులకు పదునెనిమిదవ శతాబ్దమందేగెను. అప్పటికా దేశమున పందులు లేవు. కుక్ తన యోడమీద తీసుకొనివెడలిన పందుల నాదేశమున విడచెను. ఆనాటినుండియు పందులసంతతి పెరుగదొడగెను. అప్పటినుండియు పందులొక మారకపు వస్తువుక్రింద చెలామణి యగుచున్నవి. ఆదేశపు స్త్రీలను కొనుటకు ఒకటిరెండు పందులను స్త్రీ తల్లిదండ్రులకు యియ్యవలయును. స్త్రీ యెక్కుడు సౌందర్యవతియై పాలక కుటుంబమునకు చెందినదైన ఆమెకై యెక్కువ పందుల నియ్యవలసియుండును. రెండుసీసాల విస్కీగాని బ్రాందీగాని యొసంగిన

యడల ఒక స్త్రీని భార్యగ కొనవచ్చును. ఆదేశీయులు బంతియాటలు మున్నగు క్రీడలాడునపుడు గెలిచినవారలకు రెండు మొదలు ఐదుపందులవరకు యిచ్చెదరు. అదియొక గొప్ప గౌరవము.

### మాటలులేని బేరసారము.

దేశదేశాల తిరుగుచుండు యింకొక పాశ్చాత్యుడు ఆఫ్రికాయందలి కొన్ని పద్ధతులగురించి యీ క్రిందివిధమున తెలిపియున్నాడు.—"నేను ఆఫ్రికాయందు సంచార మొనరించుచున్న సమయమున ఆ యడవిజాతులయందు గల కొన్ని వింత వింత పద్ధతులను గమనించితిని. అందు ముఖ్యముగ చెప్పదగినది ఒకరి వస్తువు లొకరు మార్చుకొనునది. ఆపద్ధతి నాకెంతయు ఆశ్చర్యము గలిగించినది. వారల సత్య సంధత వారియెడ గౌరవము కలిగించినది. నివాసప్రాంతముల కొకించుక దూర మునుండు చెట్లు, రాళ్ళు యివియే యీ వస్తువులు మార్పుస్థానములు. ఒకడొక వస్తువును కొనివచ్చి వృక్షచ్ఛాయను విడచి అటనుండి కొంత దూరముననున్న నీడలో కూరుచుండును. ఫలానితావున నుంచబడిన ఫలానివస్తువునకు మారుగ ఫలానివస్తువు నాతడు వాంఛించునని ఆ జాతీయు లెరుంగుదురు. ఆవస్తువులకు మారుగ కావలసిన వస్తువులుగల యాతడు, అటనున్న వస్తువులకుమారుగ నియ్యవలసి నన్నివస్తువులను న్యాయముగ అటవదలి అచ్చట నుంచబడిన వస్తువులను తీసికొని వెడలిపోవును. ఈపద్ధతిలో అన్యాయము ఒక్కమారేనియు జరుగదని తెలుపబడి యున్నది. దానినిబట్టి ఆ యాటవిక తెగలయందు న్యాయముకలదని మనము గ్రహింపనగును.

### అద్దమునకు నాలుగు కోళ్ళు.

అబిసీనియా దేశములో యీవస్తువులమారకము కలదు. వృద్ధులగు పెద్దలు యీవస్తువుల మారకపు విధానమును నిర్ణయించియుందురు. వాటి ననుసరించి వ్యవహారములు సాగుచుండును. ఈమారక మీదేశమున యీ క్రిందివిధమున సాగుచున్నది. ప్రాతబడిన సైనికదుస్తులకు ఒక మేక; సైనికదుస్తులు, ఒకపరాయి ఒక మేక ఒకకోడి; టోపీకి 2 కోళ్ళు, ఖర్జూరపు ఆకుతో నేసిన టోపీకి 30 కొబ్బరికాయలు, అద్దమునకు 4 కోళ్లు, ఈవిధమున ఆ దేశమున మారకము సాగుచున్నది.

# నమ్మిన నమ్ముడు, లేకున్న లేదు.

వత్సరమునకు 3,000,000 కుక్కల వంతున ఇంగ్లాండులో లైసెన్సు చేయ బడుచుండును.

* * *

పదిలక్షల జనసంఖ్యగల యేబది నగరములు ప్రపంచమందుగలవు.

* * *

స్వదేశమున తయారగు సారాయములుగాక ఏడాదికి 1,120,839 పీపాల సారాయి యేటేట ఇంగ్లాండుకు దిగుమతి చేయబడుచుండును.

* * *

ఫ్రాంసులో మేజరులగు మూడువంతుల పురుషులలో ఒకవంతుమంది (అనగా 13,000,000) పురుషులు బ్రహ్మచారులై యున్నారు.

* * *

పిచ్చుకలు చూచుటకు చాలచిన్నవి. ఆర్జంటైనాలోగల ద్రాక్షతోటలమీద పడి యీపిచ్చుకలు యేడాదికి 3,000 పౌనుల ఖరీదుగల పండ్లను నాశన మొనరించుచున్నవి.

* * *

ఫ్రాంసు దేశములో ప్రతి నూరుదంపతులలోనను 23 కుటుంబములకు వంతున సంతానములేకుండ నున్నారు.

టర్కీదేశమందు మోటారు డ్రైవర్లు లైసెన్సులను పొందునపుడు వివాహాపత్రములకుకూడ చూపవలయును వివాహితులు బాధ్యతగలిగి వర్తింతురను నమ్మకముమీద నీషరతు ఉంచబడినది.

* * *

పారిస్ నగరములో అద్దములు తప్ప వేరెట్టివస్తువుగాని ఉపయోగింపకుండ నిర్మింపబడిన సౌధముగలదు. సాధ్యమగునంత వెలుతురునులోనికి రానిచ్చుటయే యీనిర్మాణముయొక్క ప్రధానోద్దేశము

* * *

ఒక మైలుపొడవుగల రైలు ఒుటీవల అమెరికాయందు నిర్మింపబడినది. రైలుయొక్క నీడ్చెడు యింజను 99 అడుగుల పొడవున్నది.

* * *

అమెరికా దేశీయులు చాకలిషాపులకై ఏడాదికి 140,000,000 పౌనులు వెచ్చించెదరు.

* * *

లండను నగరమందలి సర్వీస్ మోటారుబస్సులక్రింద వారమునకు 600,009 గాలనుల పెట్రోలు ఖర్చుచేయబడుచున్నది.

ప్రపంచపు మొత్తపు జనసంఖ్యలో ఐదవవంతు చీనాయందు నివసించు చున్నటులున్నది. చీనా జన సంఖ్య 1,900,000,000.

* * *

ప్రపంచములో 34,400,000 టెలిఫోనులు కలవు. ఈ పెద్ద మొత్తములో 2,000,000 మాత్రమే గ్రేట్ బ్రిటనులో నున్నవి.

* * *

మోటారుకారు దీపములవలె ప్రకాశమానముగ వెలుగుచుండు కనులుగల వింతచేపలు లండను మత్స్యప్రదర్శనశాలలోనికి కొనిరాబడినవి.

* * *

బానిసపద్ధతి నిర్మూలింపవలసినదిగను అందులకు వలయు ప్రయత్నములను చేసెదమనియు ప్రపంచమందలి అన్ని ప్రభుత్వములును అంగీకరించి పత్రము మీాద సంతకము చేసియుండినను ప్రస్తుతము 5,000,000 మంది బానిసలున్నారు.

* * *

న్యూయార్కు నగరమున బాల్యవివాహముల సంఖ్య యెక్కువ యగుచున్న కారణమున ప్రభుత్వమీా దురలవాటును నిర్మూలింప నేర్పాటు చేయుచున్నది. పాఠశాలకేగుచున్న 552 బాలికలకు వివాహములాయెను.

* * *

బీరు పారాయణమువలన గల చెడుగును గమనించిన జర్మనిదేశీయులు నూటికి 75 మందివంతున "కోకో" పానీయమును త్రాగుచున్నారు.

* * *

ప్రస్తుతము మూడురకములగు మెరపులు పిడుగులున్నవి: ఒకటి మెరపునుండి మెరపునకు తగులునది, మరియొకటి మేఘమునుండి భూమికిపడునది; యింకొకటి భూమినుండి ఆకసమునకు తగులునది.

* * *

గతవత్సరములో అమెరికా సంయుక్త పరగణాలయందు 12,000 మంది హత్యగావింపబడిరి.

* * *

1905–వ సంవత్సరములోనున్న క్రైస్తవ ప్రచారకులకన్న 2,308 తక్కువ మంది ఇంగ్లాండునందు గలరు.

—o—

## పాఠకుల ప్రశ్నలు—సంపాదకుని సమాధానములు.

ఆనందబోధిని పాఠకులకు సందియములను తీర్చుటకు సలహాలు యీ క్రింద నొసంగబడుచుండును. పేరు పత్రికలో ప్రకటించుట ఉత్తమముకాదు గాన పౌరాణిక నామములు, పుష్పముల పేర్లు మున్నగునవి గురుతు నామములుగ బెట్టి వ్రాయుచు తరువాత పూర్తి పేరును విలాసమును వ్రాయవలెను. సమాధానము ప్రకటింపగోరువారి పూర్తి విలాసము లేనిదే సమాధానము లొసంగబడవు. ప్రత్యేక సమాధానములు వలయువారు అణా కానీబిళ్ళను పంపవలెను.

—సంపాదకుడు.

నాకు 1927 సంవత్సరములో ప్రథమ వివాహమైయుండెను ఆభార్య 1929 సంవత్సరంలో మరణించుటచే 1930 సంవత్సరం మరలా వివాహము చేసుకొంటిని. ఆమెకు యిప్పుడు 18 సంవత్సరములు వయస్సు; యింకను రజస్వలకాలేదు. నానాటికి కృసించిపోవుచున్నది యెన్ని ఔషధములు యంత్రతంత్రములచే చికిత్సలు చేయించినను గుణమేర్పడలేదు. అందువలన నాస్నేహితులు నాబంధువులును మరల వివాహముచేసికొమ్మని బాధింపుచున్నారు. యిప్పుడున్న భార్య నాగతియేమిచేయుదువు అని ప్రశ్నింపుచున్నది. నాకు యిప్పుడు 22 సంవత్సరముల వయస్సు. నాకు పై విషయములలో యేయోచనా సరియైనది స్ఫురించలేదు. గాన సరియైన సమాధానమివ్వ మిమ్ముల విధేయతతో ప్రార్థింపుచున్నాను.

వివాహమునకు ప్రేమయే ఆధారముగాని కామతృష్ణకాదు. కనుక మీ ద్వితీయభార్య యెట్లైనను సుఖముగ ఆరోగ్యముగ నుండులాగున చేయు బాధ్యత మీయందున్నది. ఇతరుల ప్రోత్సాహము యీవిషయమున గైకొనరాదు. ఆమె రజస్వల కాకుండుటకును, నానాటికి యెండిపోవుటకును కారణము ఆమె శరీరములో వెన్నెముక నంటియుండు లోజ్వరమనియు దాని నిక్కాకవలన ఆమె యట్లగుచున్నదనియు మా ఆయుర్వేదవైద్యులు సలహానిచ్చుచున్నారు. అనంతరము యిందులకు పాశ్చాత్య వైద్యమందు చికిత్సకలదనియు ఔషధప్రయోగములవలన కుదురుననియు కాని యిందులకు కొంచము యెక్కువకాలము పట్టుననియు పాశ్చాత్య డాక్టర్లు సలహానిచ్చుచున్నారు. కనుక ఆశవీడక యింటివైద్యముతోనే ఆపక జిల్లా వైద్యాలయమందలి ప్రధానవైద్యులకడ సలహానంది మందుయిప్పించవలెను. శ్రమతీసికొని ఆమెకు సరియైన ప్రదేశమున మంచిమందు యిచ్చునది మరల వివాహ మాడుటకన్న యెన్నియోరెట్లు సుఖమును గూర్చగలదు. గాన మాసలహా ననుసరింతురుగాక.

"శంకరి" కళ్యాని—నా శరీరము ఒకనాటి కింకొకనాటికి స్థూలమగుచున్నది. అందుచేత నాదేహమే నాకు భారమనిపించుచున్నది. నాశరీరభారము తగ్గుటకు యేదేని ఉపాయముండిన తెలుపగోరెదను—

సహజముగ శరీరము యెక్కువగ పెరుగుటకు కారణము సోమరిపోతుతనము. శరీరమువకు వలయునంత కష్టమియ్యవలయును. అంగువలన ప్రతిదినమును ఉదయము సాయంత్రమును ఒక మైలు వంతున షికారుకేగుడు. మీరు అలవాటుపడియుండు వరియన్నమునకు మారుగ గోధుమరొట్టెను అలవాటు చేసికొనుడు: నెయ్యిని సాధ్యమగునంతవరకు తగ్గింపుడు. ఇట్లు చేయుటవలన మీదేహము యొక్క స్థౌల్యము క్రమముగ తగ్గగలదు.

"కళ" బెజవాడ—ఈమధ్య నేను నాస్నేహితులతో కృష్ణానది నానివున్న అనేక దేవాలయాలను చూచాను. ఆ దేవాలయాలలోని మూడువంతులు విగ్రహాలు హైందవ శిల్ప సాంప్రదాయాలకు విరుద్ధమై వున్నట్లు కనబడుతూవున్నాయి. శిల్పశాస్త్రంలో కొంచం ప్రవేశంవుండిన నాకు దీనికి కారణం తెలియడంలేదు. కారణం ఏమన్నా మీరు తెలిపితే సంతోషిస్తా—

పూర్వ మొకప్పుడు ఆంధ్రదేశము బౌద్ధమతమును మనమార యాదరించియుండెను. కాని హిందూమతాధికారులు రాజులసహాయమున బౌద్ధమతమును ఆంధ్రప్రాంతములనుండి దౌర్జన్యతాంత్రిక మార్గములననుసరించి పారద్రోలియుండిరి. ఆసమయమున నే బౌద్ధకాలమున కృష్ణానదిపొడవున అటనట నిర్మింపబడిన బౌద్ధాలయములు హిందువుల హస్తముల జిక్కినవి. అందలి విగ్రహములను కళను హిందువులు చెక్కివైచి తమ దైవములుగ మార్చుకొనిరి. అందువలన బౌద్ధశిల్పము బలాత్కారముగ హిందూ శిల్పమైనది.

---

## పురపాలక సంఘాధ్యక్షుల యెన్నికలు.

రావుసాహెబు ఉన్నవ రామలింగముగారు, బరహంపుర పురపాలక సంఘమునకు అధ్యక్షులుగ యెన్నుకొనబడిరి.

కర్నూలు పురపాలసంఘమునకు శ్రీ ఏ. అచ్చయ్యశెట్టిగారధ్యక్షులుగ నెన్నుకొనబడిరి.

శ్రీ సీలం జగన్నాథరావు నాయుడుగారు, బందరు పురపాలకాధ్యక్షులుగ యెన్నుకొనబడిరి.

రాజమహేంద్రవర పురపాలకాధ్యక్షులుగ శ్రీ కె. వి. ఆర్. స్వామి నాయుడుగారెన్నుకొనబడిరి.

శ్రీ కాశా సుబ్బారావుగారు, బెజవాడ పురపాలకాధ్యక్షులుగ నెన్నుకొనబడిరి.

గుంటూరు పురపాలకాధ్యక్షులుగ డాక్టర్. శంకర వేంకటరావుగారెన్నుకొనబడిరి.

# గాంధి గీత.



**దేశీయ మహాజనసభ వాంఛలు.**

**మోహనదాస కరమ్ చంద్ గాంధి.**

భారతదేశమున మాకుగల రాజకీయసంస్థలలో నే నెరింగినంతవరకు దేశీయ మహాజనసభయే పురాణమైనది. ఈ రాజకీయసంస్థ యేబది వత్సరములనుండియు క్రమముతప్పకుండ యెట్టి యాటంకమును లేకుండ ప్రతియేటను అఖిల భారత సమావేశములను సాగించుచు వచ్చుచున్నది. అది చెప్పునదియు చేయునదియు నొక్కటిగ జాతీయతనే ఆదర్శముగా గలిగియున్నది. ఈ సంస్థయే యొక్క ప్రత్యేకసంఘము యొక్కగాని తెగయొక్కగాని ఆశయములకై ప్రాతినిధ్యత వహింపదు; పాటుపడదు. ఈసంస్థ యావద్భారత సంబంధమగు అన్ని తెగలయొక్క యాశయములకును పాటుపడును. ఆదియందీ దేశీయ మహాజనసభా స్థాపనోద్దేశము వెల్లడించి దానిని స్థాపించినది అలెన్ అక్టేవియస్ హ్యూమ్ అను నొక ఆంగ్లేయ మేధా సంపన్నుడేయని తెలుపుట కెంతయు సంతసించుచున్నాను. ఈ మహాసంస్థ సంస్థాపింపబడిన యనంతరము, ఫిరోజిషా మెహతా, దాదాభాయ్ నవరోజీ అను నిరువురు పార్సీలచే పెంచబడి దినదినాభివృద్ధి నందుచువచ్చినది. అందువలన శ్రీ దాదాభాయి నవరోజీని రాజకీయ వృద్ధఋషి యనిపిలచుటకు భారతదేశము శ్లాఘించుచుండును. ఈ దేశీయమహాజనసంస్థ సంస్థాపింపబడిన నాటినుండియు నిందు మహమ్మదీయులు, క్రైస్తవులు, ఆంగ్లో హైందవులేగాక అన్నిమతములు, తెగలు పద్ధతులకు జెందినవారందరును జేరియుండిరి. స్వర్గీయ బదరుద్దీన్ తయాబ్జీగారు దేశీయ మహాజనసభతో నేకీభవించిరి. దేశీయ మహాజన సభాధ్యక్షస్థానమును మహమ్మదీయులును, పార్సీలును అలంకరించియుండిరి. ప్రస్తుతము భారతీయ క్రైస్తవుడగు డబ్ల్యు. సి. బెనర్జీగారిని దేశీయ మహాజన సభాశయములతో నేకీభావించిన నేటి భారతీయ క్రైస్తవనాయకులలో నొక్కనిగ పేర్కొనగలను. ఉత్తమ భారతీయుడగు శ్రీకాళీచరణ బెనర్జీగారు కూడ దేశీయమహాజనసభాశయముతో నేకీభవించియున్నారు. శ్రీ కె. టి. పాలుగారు మనమధ్య లేనందులకు నావలెనే మీరందరును వగచెదరని నమ్ముచున్నాను. నియమువిధానము ననుసరించి ఆయన దేశీయ మహాజనసభలో నాయెరిగినంత వరకు సభ్యత్వము వహింపకయుండినను ఆయన పరిపూర్ణమగు జాతీయభావ పూరితుడగు జాతీయ వాదియని నే నెరుంగుదును.

నేడు మనలవిడచి దివికేగిన స్వర్గీయ మౌలానా మహమ్మదాలీగారు దేశీయ మహాజన సభాధ్యక్షస్థానము నలంకరించియుండెను. ప్రస్తుతము పదునైదుమంది సభ్యులుగల దేశీయ మహాసభా కార్యసంఘమందు నలువురు మహమ్మదీయులున్నారు. స్త్రీలు యీ మహా సంస్థకధ్యక్షత వహించిరి. ఆదియందు శ్రీమతి అనీబిసెంటుగారును

అనంతరము శ్రీమతి సరోజనీ దేవిగారును దేశీయ మహాజన సభాధ్యక్షస్థానము నలంకరించిరి. శ్రీమతి సరోజనీదేవిగారు నేడు కార్యసంఘ సభ్యత్వమును వహించుచున్నారు. ఈ సంస్థ యందు జాతిమతభేదము లెట్లులేవో అట్లే స్త్రీ పురుష భేదములుకూడ పాటింపబడుటలేదు.

## అస్పృశ్యులు.

అంటరానివారిగ పరిగణింపబడుచున్న వారల గురించి దేశీయమహాజనసభ ప్రారంభమునుండియు పాటుపడుచునే యున్నది. పూర్వము దేశీయ మహాసభతో పాటు సంఘసంస్కార మహాసభ కూడ జతచేయబడి సాగింపబడుచుండెడిది. ఈ సంస్కార సభావిషయమున స్వర్గీయ రేనడేగారు తమ యితరకార్యములతో యెక్కుడు శ్రద్ధ వహించి పాటుపడుచుండెడివారు. ఆయన నాయకత్వముక్రింద సాగుచుండిన యీసంఘ సంస్కార సమావేశములందు యీ యంటరాని వారిగ పరిగణింపబడెడు వారియొక్క సమస్య అత్యంతశ్రద్ధతో గైకొనబడి యున్నయట్లు ఆ సభా కార్యక్రమముల నొకమారు పరిశీలించుచో మీకు తెలియగలదు. కాని ౧౯౨౦-వ సంవత్సరములో దేశీయ మహాసభ సంపూర్ణ బాధ్యతను వహించి అస్పృశ్యతా నివారణ మనునది ముఖ్యమగు నొక రాజకీయ సమస్యగా నిర్ణయ కార్యక్రమమందు గైకొనెను. అన్ని తెగలమధ్యను సామరస్యభావ మవసరమనియు, హిందూ మహమ్మదీయ సఖ్యత స్వరాజ్య ప్రయత్నమందెంత యవసరమని తలంపబడెనో అంటరానితనమును నిర్మూలన మొనరించుట యనునదియు సంపూర్ణ స్వాతంత్ర్యము నందుట కంతటి యవసరమని దేశీయమహాసభ విశ్వసించినది. ౧౯౨౦-వ సంవత్సరము దేశీయమహాసభ యెట్టి నిర్ణయములను గావించియున్నదో అట్టి నిర్ణయముతోనే నేటికి కూడ యున్నదిగాని యించుకేనియు మార్పుచెంది యుండలేదు. అందువలన యీసంస్థ చెప్పినట్లుగ మొదటినుండి నేటివరకు జాతీయతకొరకే పాటుపడియున్న నిజాంశము నిప్పుడు మీరు గురుతింపగలరు. దేశీయమహాజనసభ ప్రథమదినములలో మీతరపునకూడ పనిచేసియుండినదని చెప్పగలను. ఇండియా G.O.M. కారణమున కాశ్మీరము, మైసూరు సంస్థానముల పక్షముల దేశీయ మహాజనసభ యెక్కువగ పాటుపడియున్నది. ఈ రెండు సంస్థానములును దేశీయ మహాసభకును, స్వర్గీయ దాదాభాయి నవరోజీ గారికిని యెంతేని ఋణపడియున్నవని నేను యీ యుపసంఘమునకు చెప్పుచున్నాను. నేటికికూడ సంస్థానములయొక్క అంతరంగ వ్యవహారములయందెట్టి జోక్యమునుగాని గైకొనకుండుట మూలమున సంస్థానాధీశుల కెంతేని దేశీయ మహాసభ సహాయపడుచున్నది. నే నిప్పుడొసంగిన కొలది విషయములబట్టియు దేశీయ మహాజనసభ యేవిధమున తాను వహించు బాధ్యతకు అర్హతను సంపాదించుకొని యున్నదో యీ యుపసంఘమును భారత వ్యవహారములయెడ యించుక శ్రద్ధవహించువారును గ్రహింపగలరని నేను తలంతును. కొన్నికొన్ని సమయములందు ఆశయానుకూలమగు ఫలితముల నీసంస్థ బడసియుండలేదని నే నెరుగుదును కాని దేశీయమహాజనసభా చరిత్రవివరములను మీరు పరిశీలించితిరేని యీ సంస్థతరుచు ఉన్నతమగు మార్గముల ననుసరించి యేకొలది మారులో తప్ప తరుచు విజయచిహ్నములనే ధరించియున్నదని మీరు గ్రహింపగలరు. అన్నింటికన్నను ముఖ్యముగ నీమహాసంస్థ భారతదేశమందు అమాయకులై ఒంటిపూట భోజనములతో, 700,000 గ్రామములందు వసియింపుచుండిన భారతీయులకొరకు పాటుపడగలదిగ మీ రెరుగవలయును. భారత గ్రామ

జీవనులయొక్క సమస్యలు ప్రాధాన్యము లగుట వలన గమనార్హములగు కొన్ని యితరవిషయములు తరుచు ఉపసంహరింప బడుచుండును. అందువలన అపుడపుడు విషమపరిస్థితులు యేర్పడు చుండుటయు వాటిని చక్కజేయు చుండుటయు తటస్థించుచుండును. ఇట్టి సమయమున విషమ పరిస్థితు లెన్నియేని యేర్పడినచో దేశీయ మహాజనసభ గ్రామజీవనుల కనుకూలము గలుగుటకు గాను తప్పక త్యాగ మొనర్చునని నేను ఘంటాపథముగ చెప్పగలను. దేశీయ మహాజనసభ వ్యవసాయ దారుల యొక్కయు కార్మికుల యొక్కయు ఫలవృక్షమగు మహాసంస్థయని యెరుంగవలయును. 2000 గ్రామములందు నివసించు 50,000 వేలమంది స్త్రీలకు దేశీయ మహాజనసభ అఖిల భారత చరఖాసంఘముద్వారా పనిని కల్పించియున్నదని వినుటకు యిటనున్న భారతీయ సభ్యులుకూడ ఆశ్చర్యమందెదరు. చరఖా సంఘ సహాయము నందుచున్న స్త్రీలలో సగముమంది మహమ్మదీయవనితలేయని చెప్పుట కెంతయు సంతసించుచున్నాను. అంటరానివారలుగ పరిగణింప బడువారు వీరిలో వేలకొలదిగనున్నారు. ఈ నిర్మాణవిధానము ననుసరించి గ్రామములలోనికి ప్రచారముచేయగలుగుచున్నాము. ఈవిధముగ నే భారతదేశమునగల 700,000 గ్రామములలోనికిని దేశీయ మహాజనసభ నిర్మాణ కార్యక్రమమును వ్యాప్తిగావింప నిశ్చయింప బడియున్నది. ఈ కార్యము మానవున కసాధ్యమైయైనను పట్టుబట్టి మానవుడే ప్రయత్నించునెడల చరఖా సందేశమన్ని గ్రామములలోనికి ప్రాకగలదని నా విశ్వాసము.

### దేశీయ మహాజనసభయొక్క హక్కు వాంఛలు.

దేశీయమహాజనసభకు పూర్తిగ అందుబాటులో లేని యట్టివాంఛలను గలిగియున్నయట్లుగ మీరు తలంపవచ్చును. అట్టి పరిస్థితులలో దేశీయ మహాజనసభయొక్క హక్కువాంఛలను సాధ్యమైనంత సూక్ష్మముగ సాధ్యమగునంత బలముతో పూర్తిగ మీ యెదుటబెట్టుటకు నేనిచ్చటనున్నాను. నాకు గల శక్తినంతటిని వినియోగించి కాంగ్రెస్ షరతుల విషయమై నేను మీకు తెలుపనున్నాను. అందులకు విరుద్ధముగ రూఢిపరచి దేశీయ మహాజన సభయొక్క వాంఛలు వ్యవసాయ కార్మికులకు వ్యతిరేకమైనవని మీరు నమ్మింపగలరేని నేను నా స్వంత యభిప్రాయమును పరిష్కరించుకొందును. నేను న్యాయసమ్మతమగు షరతులుండిన వాటి కంగీకరించుటకు సిద్ధముగనున్నాను. కాని దేశీయ మహాజనసభయొక్క ప్రతినిధినగు నేను పరిష్కార మవసరమేని అందుల కంగీకరించుటుత్తమము కాగలదని నేను ఆ మహాసంస్థ కెరుక చేసి ఆసంస్థ యుత్తరువునకై వేచియుందును.

[పిమ్మట గాంధీమహాత్ముడు కరాచీ తీర్మానమును చదివి అనంతర మీరీతి నుపన్యసింప దొడగెను.]

ఈ తీర్మానము నాధారముగాగొని అందుల కనుగుణ్యమగు వాతావరణమునకై యీ సభకు చేదోడుగ నేర్పరుపబడిన వివిధోప సంఘముల యొక్కయు, చక్రవర్తి ప్రభుత్వముయొక్క యభిప్రాయమును తెలియజేయు ప్రధానామాత్యుని యొక్క నివేదనను నావలయునంత జాగరూకతతో పరిశీలించియుంటిని. అందుమీద నా కుదయించిన యభిప్రాయ మొకవేళ కొంచము పొరపాటైన కావచ్చును. (అది సవరింపబడుట కంగీకరింతును) కాని యీ పరిస్థితులు దేశీయ మహాసభయొక్క ఆదర్శమునకును ఆశయములకును చాల వరకు కొరబడి, దూరమై యున్నవని మాత్రము తెలుచున్నది. అట్టిసమయమందుకూడ వాటితో

సేకీభవించుటకు తగిన యవకాశము హక్కులు నొసంగబడియున్నవి. కాని అవి దేశీయ మహాసభయొక్క ప్రధానాశయములను వెల్లడించు కరాచీ తీర్మానముయొక్క ప్రధాన సూత్రములకు లోబడినవై యుండవలయును.

ఈ సమయమున నాదృష్టిలో అత్యంత పవిత్రవంతమగు ఇండియాప్రభుత్వమునకును దేశీయ మహాసభకును జరిగిన సంధిని నేను దృక్పథములోనికి తెచ్చుకొనుచున్నాను. ఆ సమాధాన మన్నివిధములను చాల పునీతమైనది. ఆ సమాధానమందు దేశీయమహాసభ ఫెడరేషను విధానము నంగీకరించియున్నది. ఆ విధానము ననుసరించి బాధ్యతయంతయు కేంద్ర (ప్రభుత్వము) మందుండవలయును. అంతియెగాక భారతదేశమున కవసరమగునంతవరకును రక్షణ (Safe Guards) లుండవలయునను అంశమునుకూడ భారత దేశీయ మహాసభ యంగీకరించినది.

## భాగస్వామ్యత.

ఎవ్వరో నాకు జ్ఞప్తిలేదు కాని నిన్నటి దినమొక ప్రతినిధి ప్రయోగించిన వాక్యమొకటి మాత్రము నాజ్ఞప్తినుండి మరలుటలేదు. ఆ వాక్యము చాల బలవత్తరమయినది. మేము 'వట్టి' రాజకీయ ప్రణాళికను వాంఛించము. ఆ వాక్యము వినినయంతనే నాకు స్ఫురణకు వచ్చిన భావమే ఆ యుపన్యాసకుని యుద్దేశమో కాదో నాకు తెలియదు; కాని యీ వాక్యముమాత్రమొక భావమును చక్కని యాకృతితో పూర్తిగ ప్రదర్శించియున్నదని మాత్రము నాకుతోచినది. చదువుటతోనే భారతదేశము వాంఛించినదంతయు నొసంగబడినయట్లుగ పైకి కానుపించుచు అనేక ప్రతిబంధకములతో కూడుకొనిన రాజకీయ ప్రణాళికను నేనుగాని దేశీయ మహాసభగాని వాంఛింపదు; అందులకై పార్థింపదు. మేము సంపూర్ణస్వాతంత్ర్య సంపాదనాభిలాషులమై ప్రయత్నించుచుండిన అట్లు ప్రయత్నించుటయెదియో నొక గర్వమువలనకాదు. ఇంతటితో బ్రిటిషుప్రజలతోగల సంబంధ మంతటిని త్రుంచుకొంటిమని లోకముయెదుట వెన్నులు విరచుకొని తిరుగుటకుకాదు. అట్టిదేదియును యెంతమాత్రమును కారణములు కాజాలవు. ఈ కాంగ్రెస్ నిర్ణయమందే భాగస్వామ్యత్వమును దేశీయ మహాజనసభ వాంఛించుచున్నయట్లుగ కానవగును. దేశీయ మహాసభ రెండు వెవ్వేరు సమాన ప్రజాసమూహములమధ్యనుండు హెచ్చుతగ్గులులేని భాగస్వామ్యతను వాంఛించుచున్నది. బ్రిటిషు పౌరు డనిపించుకొనుటకును అనుకొనుటకును ఆశించుచు ఉవ్విళ్ళూరుచుండిన దినములు నా జీవితమందుండినవి. కాని నేడుమాత్ర మద్దానిని వాంఛింపను. నేను పౌరుడ ననిపించుకొనుటకన్న తిరుగుబాటుదారనియనిపించుకొనుటయే యెక్కువగ కోరుచుందును. కాని నేను రాజ్యమందలి పౌరుడ ననిపించుట కంగీకరింపను కాని 'కామన్ వెల్తు' నందలి, అంతరింపని భాగస్వామ్యతను కోరుచు కామన్‌వెల్తు పౌరుడ ననిపించుకొనవలయుననికలదు. సమానబాధ్యతలు, గౌరవము హక్కులుగల భాగస్వామ్యమునే వాంఛింతును గాని ఒకజాతి యింకొకజాతిమీద విధించు భాగస్వామ్యమును నేనెంతమాత్రమును వాంఛింపను. అందువలననే అనుకూల వాతావరణ మేర్పడిన యెడల పరస్పర సంబంధమును వదలుకొనుటకు అవకాశములు హక్కులు నుండవలెనని దేశీయ మహాజనసభ ముఖ్యముగా కోరుచున్నది. అట్టి హక్కులుండుట యిరుపక్షములకును శుభదాయకము కాగలదు. స్వదేశమందలి విషమపరిస్థితులను చక్కజేసికొనుటకు బ్రిటిషు రాజకీయవేత్తలు తీవ్రముగ నాలోచించుచు ప్రయత్నములను సాగించుచున్నారను విషయము ప్రస్తుత చర్చనీయాంశమునకు అనవసరమైనదేయైనను నాదృష్టిలో

మాత్రము గమనార్హమైనదిగ నున్నది. బ్రిటిషు రాజకీయవేత్తలు గృహకల్లోలమును చక్కజేసికొనుచున్న సమయమున మనము కొంత యాటంకమై యుందుమేమోయనియు యీ సమయమున బ్రిటిషువారు అననుకూలముగ నెట్టికార్యమును గాని చేయరనియు యీక్లిష్టసమయమున భారతీయసమస్య పరిష్కరింపబడుట ముఖ్యముగ నాచరింపబడవలసిన విషయములలో నొక్కటియని రాజకీయవేత్తలు తప్పకుండ గ్రహింతురనియు తన్మూలమున చక్రగోష్ఠి (రౌండు టేబిల్ సమావేశము) వలన వారల కెట్టి యాటంకములును రాకుండ చేసికొందురనియు ఓడమీద యుండగనే నేనేకమారులు నాలో నేనను కొనియుంటిని. బానిసత్వ శృంఖలబద్ధమై నిత్యమును విప్లవము సాగించు భారతదేశమా, లేక సరిసమానమగు గౌరవప్రపత్తులు గలిగి బ్రిటను కష్టసుఖములలో సగపాలు ననుభవించుచునుండు భారతదేశమా, ఏది బ్రిటిషుదేశమునకు ఆర్థిక సమృద్ధిని కలుగచేయగలదు? ఒక తెగయొక్క గాక, వ్యక్తియొక్కగాక సాముదాయిక సౌఖ్యమునకగుచో భారతదేశ మప్పుడు సరిసమానముగ నిలచి యుద్ధములయందు కూడ పాల్గొనగలదు. నేను నాదేశమునకు స్వాతంత్ర్యమును వాంఛించుట లెక్కింపదగిన జనసంఖ్యలో విదవవంతీదేశమునగలదుగదా, యింత బలగముతో యితర దేశములను కొల్లగొట్టి ధనరాసులను నాదేశమునకు కూర్చవచ్చునను కుచ్ఛితోద్దేశముతో నెంతమాత్రమును కాదనువిషయమును మీరెరుంగ వలయును. ప్రపంచమునగల చిన్నపెద్ద జాతుల యొక్క స్వాతంత్ర్యహక్కులను గమనింపకుండ అట్టిజాతులను జయించుటకే స్వాతంత్ర్యమును నేను వాంఛించుటయగుచో స్వాతంత్ర్యమునందుటకు నేనెంతమాత్రమును అర్హుడనుగానని నా యభిప్రాయము. మీదేశముయొక్క తీరములను చేరుసమయమున నేనీ విషయముల నన్నింటిని గురించియు బాగుగ ఆలోచించియుంటిని. భారతదేశము గౌరవప్రదమగు భాగస్వామియై యుండు నెడల లాభదాయకమని బ్రిటిషుమంత్రులను నమ్మింపగలిగితి మనుకొందము, అందువలన కలుగగల మేలెంతయుండునో గమనింపగలరా! సమాన గౌరవ మైత్రిగల రెండుజాతులు నిర్వర్తింపజాలని కార్యము లేమియుండును? బలమునకు పౌరుషమునకు అల్పసంఖ్యాకులగు బలహీనులను రక్షించెదమని పలుమారులు ప్రకటించుచుండున దొకదేశము; రెండు బలవత్తరమగు ఉత్తమమతములకు నిలయమై క్రైస్తవ, జరాతూష్ట్రమత ప్రాశస్త్యమును గలదై, పౌరాణిక చరిత్ర గలదియై, దానము ధర్మములకు పేరుగన్న దింకొకదేశము: యీరెంటు దేశములును సరిసమాన గౌరవము హక్కు గలవై యుండిన అనుపమానమగు శాంతియుత సౌఖ్య వాతావరణ మేర్పడుట కేమి యాటంకముండును? ఈ యున్నతమగు ఆశయముతో—కలతో యీ దీవికి నేనేతెంచితిని. ఈయాశయము నే హృదయమందు మననము చేసికొనుచుందును.

నే నింతచెప్పిన యనంతరము చెప్పవలసిన ముఖ్యాంశమును చెప్పియుంటినని మీరు గ్రహింపవలయును. మీరు అందలి సూక్ష్మాంశములయందలి వివరములను సరిగ సత్యమనస్కులై పూరింపగలరని నమ్ముచున్నాను. ఇట్టి సమాధానము వాంఛించునప్పుడు ముందుజరుగవలసిన కర్మకాండ యంతయు న్యాయసమ్మతముగ సాగవలయునని నేను వేరుగ చెప్పనవసరములేదు. సైన్య, ఆర్థిక, విదేశాంగ విషయముల వివరములగురించి ముఖ్యముగ గమనింపవలెనని మీకు ప్రత్యేకముగ నేను చెప్పనవసరములేదు. ఈ విషయములగురించి ఒక మిత్రుడు నిన్నటిదిన మించుక వితండముగ వాదించి

యున్నాడు కాని ఆ పథమును నేను గైకొనను. ఇరువురు భాగస్వాములు యేర్పడు సందర్భమున లావాదేవీలను యిచ్చిపుచ్చుకొనుటలను ముందుగ నిర్ణయింపవలయును. ఈ సందర్భమున దేశీయ మహాజనసభ యెట్టి అక్రమ మార్గమునకుగాని తన ఆశయమును జతసరుపదు. ఈ లెక్కల వివరములు ఒక్క భారతదేశముయొక్క లాభమునకే గాక యిరుపక్షములయొక్క మేలునకునై యున్నది. న్యాయసమ్మతముగ భరింప నవసరములేని యే యొక్క భారమును గాని భారతదేశముమీద బ్రిటిషువారు త్రోయరని దృఢముగ నమ్ముచున్నాను. భారతదేశము న్యాయముగ భరింపవలసిన దానిని తనది కానిది యట్లుగ నిరాకరింపదని చెప్పుటకుగాను దేశీయ మహాజనసభా ప్రతినిధిగ నేనిటనున్నాను. ప్రపంచమందొక గౌరవప్రదమగు జాతిగ మేము జీవింప తలచితిమేని మేము న్యాయసమ్మతముగ చెల్లింపవలసిన ప్రతిదమ్మిడీయును మేము మారక్తమును తోడియైనను చెల్లించెదము.

ఈ తీర్మానముయొక్క ప్రతివిషయమును వరుసగ గైకొని వాటినిగురించి వివరములను కాంగ్రెస్ వాదులకువలె వర్ణించుచు మీకు తెలుపనవసరము లేదని తలంతును. ఈ సభా కార్యక్రమమందు నేను పాల్గొనుటయే స్వేచ్ఛయగుచో ఆయాసమయములందాయా వివరములగురించి విపులముగ మీకందరకును విన్నవించెదను. చర్చ సాగుచుండుసమయమున సంరక్షులన నేమియో కూడ నేను తెలియబలికెదను. నేనిటనున్న యీదినములందే శాంతయుతమగు సక్రమ సంఘీభావము అనుకూల వాతావరణము నేర్పడ జేయవలసినదిగ భగవంతుని ప్రార్థింతును.

[లండను నగరములో గాంధీమహాత్ముడొసగిన ప్రథమోపన్యాసము యొక్క పూర్ణాకృతిని మా ప్రతినిధి పంపియున్నాడు.]

## నవయుగ.

ఇది శ్రీ గద్దె లింగయ్య చౌదరిగారి సంపాదకత్వముక్రింద కృష్ణాజిల్లా యలమర్రునుండి వెలువడుచున్న పక్షపత్రిక. మా కార్యాలయము నలంకరించిన మొదటి రెండు సంచికలనుబట్టియు యీ పత్రిక ఆంధ్రదేశమందలి రాజకీయసామాజిక సమస్యలపట్ల ప్రత్యేకకృషి నొనరించునట్లు కానుపించుచున్నది. ఛాందసులగు సనాతన ధార్మికబృందముయొక్క అన్యాయప్రచారమును తీవ్రముగ విమర్శించియుండిన నవయుగ నవయుగాశప్రబోధమొనరించుగాక. సం॥ చందా రెండు రూపాయలు.

## దరిద్రనారాయణ.

సంపాదకులు శ్రీ ఎర్నేని సుబ్రహ్మణ్యంగారు, అంగలూరునుండి వెలువడుచున్న పక్షపత్రిక సం॥ చందా ఒక్కరూపాయి. గ్రామజీవన సంస్కారమునకై యీపత్రిక పాటుపడుచున్నటులున్నది. మా కార్యాలయము చేరిన 6-వ సంచికలోని "దేవుడే దిక్కు" అను వ్యాసము భావపూరితమై నీతిమయమైయున్నది. గ్రామసేవ చేయదలచిన నీపత్రిక ప్రధానోద్దేశము ప్రతిపుటలోనను కానుపించుచున్నది.

# స్వోలిగెచెన్ని.

(ఆటవిక దంపతుల నిర్మలప్రేమ.)

నిరంజనుడు చాలామంది స్త్రీలను యెరుగును. అతని అదృష్టమో దుర దృష్టమొగాని అతని పరిచమైన స్త్రీలంతా నీలిమార్గాన్ని తప్పినవారె, అందువల్ల స్త్రీలకు నీతిలేదని, వాళ్లు పిలవడమే తరువాయిగా యేంచెయ్యమంటేఅది చేస్తారని అతని అభిప్రాయం. స్త్రీలంతా వొకేలాగు వుంటారని అతను అనుకోంటూ వుండేవాడు. నిరంజనునివంటి వాడు అలాగు అనుకోనడములో వింత లేదు.

నిరంజనుడు శిరిపుర మృగాలయంలో (Zoo) ముఖ్యాధికారి. నిరంజనుడా యుద్యోగంలోచేరి రెండుయేళ్లయివుంటుంది, ఒకనాడు స్వోలిగెదంపతులు మృగా లయానికి యేనుగనొకదాన్ని తీసుకువచ్చారు. ఆ ఏనుగ మహాపెద్దది, పర్వతంలా వుంది చూచేందుకు. అమెరికా దేశీయుడొకడు ఆ ఏనుగ మరణించిన తరవాత దాని ఆస్తి పంజరం అమెరికాకు పంపాలనిచెప్పి మృగాలయాధికారికి పదివేల డాలర్లు యిచ్చాడు. ఈ యేనుగ వచ్చినసందర్భంలో జరిగిన కథయిది.

అధికారులంతావచ్చి ఏనుగను పరీక్షిస్తూ వున్నారు. నిరంజనుడుమాత్రం ఆ యేనుగను తీసికొనివచ్చిన దంపతులలోని స్త్రీనిమాత్రం పరీక్షింస్తూవున్నాడు. స్వోలిగెయువతియొక్క సౌందర్యం బురదగుంటలో వున్నప్పటికీ కలకలలాడిపోతూ వున్న కమలంలావుంది. స్వల్పశ్యామలవర్ణ మయినప్పటికీ మనోహరంగావుంది ఆమె దేహం. మోహనమైననవ్వు మనస్సును కదలించి పారేస్తుంది సహజలావణ్యావతి యైన ఆకుసుమదంతి ప్రకృతిపుత్రికలా కనబడుతూవుంది. ఆసుందరాకారంతో జత యైన నవయౌవనం యింకా మెరుగుబెడుతూవుంది ఆమె అందానికి. ఆమెను చూచినవాళ్లకు ప్రకృతియే చేతనరూపం ధరించివచ్చిందా అన్నట్టుగా కనబడుతూ వుంది. ఆమె అంగసౌష్టవం, బిగియైన మైకట్టు, తుమ్మెదనలుపుకళ్లు, పడవతీగువ వర్ణింప వీలవుతుందా? అధికారులు ఏనుగనుపరీక్షించి ఆరోగ్యంగానే వుందని అంగి కరించారు. నిరంజనుడుకూడా అంగీకరించాడు.

భైరవనామంగల ఆయేనుగు తనతల్లివంటి ఆస్వోలిగయువతి లేనిదే యెక్కడ కూడావుండదు. అందువల్ల ఆమెకుజీతంయిచ్చి అక్కడ మృగాలయంలో వుంచవలసిన అవసరం యేర్పడింది. ఆమెకు జీతమిచ్చి అక్కడ వుంచడానికి ఆమె పురుషుడు లేనిదే ఆమె యెలాగువుంటుంది? ఏనుగకోసం ఆమెను, ఆమెకోసం అతనిని అక్కడ వుంచాలి. సరే ఆ యేనుగకోసం ఆ స్వోలిగదంపతులకు జీతంయిచ్చే యేర్పాటయింది. నిరంజనుడు లోలోన సంతోషించాడు.

ఏనుగవచ్చి ఒక్కవారమయింది, మృగాలయానికి వచ్చినవాళ్లందరికళ్లూ పర్వతంలావున్న 'భైరవ'మీద, నిరంజనునికళ్లు భైరవ ప్రక్కనున్న ఆస్వోలిగ యువతిమీద. ఒకనాడు నిరంజనుడు ఆమెతో "నీపేరేమి?" అన్నాడు.

"బాబూ, నాపేరు *స్వోలిగచెన్ని"

"స్వోలిగచెన్ని, ఆహా! అదివద్దు. యింకమీద నీపేరేమంటే 'చెన్ని' అని మాత్రం చెప్పు, తెలిసిందా?"

చెన్ని క్షణకాలం తెల్లబోయింది మళ్లీ ఆమెముఖం చిరునవ్వులు వెలార్చడం మొదలు పెట్టింది.

"ఇప్పుడు నీపేరేమిచెప్పు" అన్నాడు నిరంజనుడు.

చెన్ని నవ్వుతూ తలవంచుకొని "చెన్ని, చెన్ని బాబూ" అంది.

'భైరవ'వచ్చి పక్షమయింది. వచ్చినవాళ్లంతా ఏనుగదగ్గరనే మూగేవారు. ఏనుగు తొండం పైకెత్తి సలాంచేయడంచూచి సంతోషించి ఆ భైరవప్రక్కనున్న చెన్నికి డబ్బులుయిచ్చేవారు. ఆడబ్బులను అందుకునేటప్పుడు చెన్నిముఖం వికసించేది. నిరంజనుడు ఆమెకు ఒకరూపాయి యిచ్చాడు. రూపాయి యిచ్చేటప్పుడు ఆమెచేతిని నిరంజనుడు స్పృశించాడు. ఆక్షణాన్ని ఆమె ముఖభావం ముహూర్తకాలంతగ్గి మళ్ళీ చిరునవ్వు నలంకరించింది. నిరంజనుడుకూడా నవ్వాడు.

ఏనుగులలో మెలిగిన చెన్నిభర్త ఏనుగవలె శాంతంగా చూస్తూవున్నారు. దీన్నంతా ఒకనాడు.—

"అతని వర్తన విపరీతంగా కనబడుతుందేమిటి?" అని భార్యను ప్రశ్నించాడు.

---

* స్వోలిగెలను ఆటవిక తెగ యొకటి మైసూరురాష్ట్రమున గలదు. అందము అని అర్థమిచ్చు "చెన్న" అను కన్నడపదమునుండి వచ్చిన వాడుకపదము చెన్ని. చెన్ని యీ కథానాయిక.

''ఔను. అతను ఉత్తమజాతి మనిషి.''

"ఉత్తమజాతికి తగిన నడవడియా యిది!''

"ఐతే మనమేంచేయ్యగలము?"

''ఏమీా చేయ్యలేకకాదు. — కాని''

''ఇంతకు నేనంటే నీకు నమ్మకంలేదా?'' అని చెన్ని భర్తను ప్రశ్నించింది.

భార్యాభర్తలు పరస్పర ముఖావలోకనం చేసుకున్నారు. వాటి అర్థం వాళ్ళకే తెలియాలి.

మాసందినాలు అయాయి. ఆయాదివారం ప్రతి యాదివారానికి మల్లే మృగాలయకవాటం బంధింపబడింది. ఆనాడు ప్రేక్షకులు రాడానికి వీలులేదు. సాయంకాలసమయము. చెన్ని మృగాలయంలోనున్న తనగుడిసెలో కూచుంది. నిరంజనుడు ఒక అందమైన గులాబీచీర తెచ్చి ఆమెకుయిచ్చి దాన్ని ధరించమన్నాడు. మొదట వైవర్ణ్యతను పొందిన ఆమె మల్లీ కళగలిగి ఆచీరధరించి గుడిసెనుంచి బయటకు వచ్చింది.

మృగాలయంలో ఒక చక్కని చెరువుంది. చుట్టూ ఆసనములు పూల మొక్కలు లతలువున్నాయి. అక్కడకూచున్న నిరంజనుని దగ్గరకువెళ్ళి కొంత దూరంలో చెన్ని నిలచింది. చెన్నినిచూచిన నిరంజనుడు లోలోన ఉప్పొంగిపోతూ వున్నాడు. తనభావములను అణచుకోగల నిరంజనుడు యితరుల భావాలు యే విధంగా మారుతున్నావో గుర్తించలేకుండా వున్నాడు.

నిరంజనుడు చెన్నిని నీపేరేమని అడిగాడు.

''స్వాలిగె......కాదు చెన్ని బాబూ!'' అంది.

నిరంజనుడు నవ్వుతూ ''యింకమీాద నీవు మాటాడేటప్పుడు బాబు అన వద్దు'' అన్నాడు.

ఇంతలో చెన్నిభర్త యేదో పనిమీాద వెళ్తూవున్నట్టుగా అక్కడకు వచ్చి నిరంజనుని చూడనట్టుగా వెళ్తూవుంటే అతన్నిపిలిచి ''ఈమె యెవరు?'' అని నిరంజను డడిగాడు.

"ఆమె నాభార్య బాబూ!"

నిరంజనుడు రెండు రూపాయిలు అతనివైపు విసరి, వికటమందహాసంచేశాడు. తరవాత లేచి చెన్నిదగ్గరకు వెళ్లి ఆమెభుజంమీద చెయివేసి "ఇప్పుడు యీమె యెవరు?" అని అతనిని ప్రశ్నించాడు.

చెన్ని నిరంజనుని చేతిని తొలగించలేదు. ఒక్కక్షణకాలం ఆమెముఖం తెల్లబారిందికాని మళ్లీ యెప్పటికి మల్లే కాంతివంతమయింది.

భర్త రెండడుగులు ముందుకువేశాడు. ఆమె అతనికళ్లలోకి చూచింది. ఆచూపులలో యేమర్థముందో కాని అతడు ఆగిపోయాడు.

నిరంజనుడు తనకు విజయంచేకూరిందని నవ్వుకొన్నాడు. "నేను యెవరు?" అని మళ్ళీ అతనిని అడిగాడు.

"మీరు నాయజమానులు, నాతండ్రులు."

"ఇప్పుడు యీమె యెవరో చెప్పుచూతాం?" అన్నాడు సగర్వంగా.

చెన్నిభర్త చేతులు ముకుళించి "యీమె నాతల్లి బాబూ!" అన్నాడు. ఆసమయాన్ని ఆస్వోలిగె దంపతుల ముఖములను చూడాలిగాని వ్రాయ వీలుపడదు. నిరంజనుడు మరిరెండు రూపాయిలు అతనివైపు గిరవాటువేసి, చెన్నిచేతికి ఒక నోటుయిచ్చి "చెన్నీ, యీరాత్రి వెన్నెలవిహారం. రాత్రి ఎనిమిదిన్నర గంటలకు వస్తా. నీవుమాత్రం యీక్రొత్తచీరతోనే రావాలిసుమా!" అన్నాడు.

"చిత్తం."

నిరంజనుడు వెళ్ళిపోయాడు. అదేదిక్కుకు ఆదంపతులు నేలనుపడివున్న రూపాయలు విసిరేశారు. చెన్ని చేతిలోనున్ననోటును చించిపారవేసి దానిమీద ఉమ్మివేసి కాలితో నులిపేసింది. తరవాత ఆదంపతులు హృదయపూర్వకంగా మాటాడుకొన్నారు.

నిరంజనుడు ఉద్యోగి, సరిగ్గా 8-30 నిమిషాలకు తయారయాడు. 'చెన్నీ' అని పిలవడము తరవాయిగానే స్వోలిగెయువతి, కలకలనవ్వుతూ గుడిసెనుండి బయట బడింది. ఆమెను నిరంజనుడు కొలనితీరానికి తీసుకువెళ్లాడు.

వెన్నెలేమిటి పుచ్చపువ్వులా వెలిగిపోతూవుంది. నిరంజనుడు ఆమెతో సరసాలాడడానికి ప్రారంభించాడు. చెన్ని అతని అందుబాటులో వున్నట్టుగా నేవుండి చేతులు చాచిపట్టుకోబోతూవున్నపుడు లేడిలాగు దాటేది. అలాగు తప్పించుకొని కొంతదూరంవెళ్ళి నిలచి నిరంజనుణ్ణి పిలిచేది. అతను పరుగెత్తివచ్చేలోపల రివ్వున తూరీగలాగు యెగిరిపోయేది. ఈవిధంగా ఆమె అతన్ని ఆ చెరువుచుట్టూ త్రిప్పింది. ఆకరుకు భైరవంవైపు వెళ్ళింది. 'యిదిగో నిన్ను యీమారు వదలను' అంటూ నిరంజనుడు ఆమెను వెంటతగిలాడు. చెన్ని వెన్నెలకోలలవంటి మృదుల మందహాసాలను వదలుతూ భైరవంయొక్క నాలుగుకాళ్ళ మధ్యనుంచీ దూరి అవతలికి పోయింది. చెన్ని మంత్రాలు ఉచ్ఛరిస్తూ వున్నట్టుగా స్వోలిగభాషలో వడివడిగా చెవుతూ వచ్చింది. నిరంజనుడు విడువలేదు. భైరవం కాళ్ళగుండా తానుకూడా పోప్రయత్నించాడు. ఇంతలో యేదో పెద్ద అరవు, దబ్బను శబ్దము.

మర్నాడు స్థానిక దైనిక పత్రికలో యీ క్రిందివిషయం ప్రకటితమైంది.

"మృగాలయాధికారి శ్రీ నిరంజన్‌గారు గతరాత్రి మృగాలయము లోనికేగి ఒకమాసము దినములక్రింద వచ్చిన భైరవమను యేనుగునకు చికిత్సయొసంగు తలంపుతో—గజరక్షకులగు స్వోలిగదంపతులు కుటీరమున సుఖముగ నిదురించుచుండుట నెరింగి వారినిదుర కేలయంతరాయము కలిగింపవలెనను తలంపుతో భూతదయాపరులగు శ్రీ నిరంజనుగారే స్వయముగా ఆమందును ఏనుగకియ్య ప్రయత్నింపగ ఆ యేనుగు ఆయనను కాలితో త్రొక్కి చంపియున్నది. దాతయు, శాంతస్వభావులును నీతిపరులును అగు శ్రీ నిరంజనుగారి మరణమువలన యీనగరమునందు తీరని లోపము వాటిల్లినది. వీరి యాత్మకు శాంతిగలుగుగాత యని భగవంతుని ప్రార్థించుచున్నాము.

[కథాంశము "కథాంజలి" యను కన్నడ పత్రికయందు శ్రీ జి. పి. రాజరత్నం గారు బి. ఎ. వ్రాసిన "కసరిన కమల" యను కథనుండి గైకొనబడినది.]

# ప్రేమ—వివాహసమస్య

(ఒక యువతి వ్రాసిన దైనిక గ్రంథభాగము.)

మార్చి ౯

నేడు "నామిత్రుల" క్రింద తలపబడుతూ వున్నవాళ్లు వచ్చారు. వాళ్లు వాళ్ళకు సంబంధించిన మంచిచెడ్డలు, కష్టనష్టాలు అన్నీ చెప్పుతూ వుండేవారు. వాళ్ళ రహస్యాల్ని యింకొకరికి వేళాకోళానికన్నా మారుపేరులతోనన్నా వొకమారుకూడా నేను చెప్పియుండలేదు. వాళ్ళందరికీ నాకు తోచిన సలహాలు యిస్తూవుండేదాన్ని.

మేమంతా సహచరులమై చాలాకాలం గడపినా వాళ్ళల్లో యెవ్వరున్నూ నా ఆత్మసంబంధమైన విషయాలను కనుక్కోలేదు. నా చరిత్ర, నా దుఃఖం అంతా నాకే;-అందువల్ల నేను మిత్రులు లేకుండా వొంటరిగా పెరిగానని చెప్పవచ్చును. నా వివాహవిషయం వాళ్ళకు ఆశ్చర్యంగా కనబడ్డది. ఇన్నాళ్ళవరకూ యేమీ లేదే, యింతలోనే యిదిఅంతా యెలాగు యేర్పడింది? అని వాళ్ళు ఆశ్చర్యపడ్డారు. అందువల్ల యిది యెలాగు తటస్థపడిందో నా అభిప్రాయాలు యిప్పుడు యెలా వున్నాయో నా ప్రేమ 'థియరీ' యేమార్గాన్ని నడుస్తుందో తెలుసుకొనడానికని వాళ్ళంతా యిలారావడం, కాని వాళ్ళ ఆశ్చర్యానికి తగిన సమాధానమయ్యే కారణాలు చెప్పడము నాకు అంత అవసరంలాగు కనబడలేదు.

వీళ్ళందరి సంగతి యిలా వున్నప్పటికీ, రేవతికి నామీద యెక్కువ ప్రేమ. అందువల్ల ఆమె అంటే నాకు యెక్కువ నమ్మకం. నా అమాయకపు ప్రేమోదంతం ఆమెకొక్కతెకే తెలుసు. ఇంకా ఆమెకు తెలియని నాజీవిత రహస్యాలు వుంటే వాటినన్నింటినీ మాత్రం ఆమెకు చెప్పాను. ఇంక మిగతవాళ్ళు నా యీ వివాహవిషయమై ప్రతి ప్రతివిషయం అనేకవిధాలుగా చెప్పుకోవడము మొదలుపెట్టారు.

నాచుట్టూ మూగిన యీ యువతీసమూహం యొక్క జీవితాదర్శాలను విన్న నాహృదయంలో యెటువంటి పరివర్తనం జనించిందో చెప్పనానికి అవకాశంలేదు. వాళ్ళకు సౌఖ్యం అంటే వాళ్ళ దృష్టిలో గంతులు, విలువయైన ఆభరణాలు తప్ప వేరే యేమిన్నీ కాదు: తాత్కాలికమైనటువంటి పైపై యానంద దృశ్యాలే వాళ్ళ దృష్టిలో మానసికప్రేమ నాధారపడిన సౌఖ్యం వాళ్ళకు గోచరము కాలేదు. ఎంతటి శోచనీయాంశము! స్త్రీ సర్వస్వతంత్రత గలిగి సంచరించడానికి తగిన పరిస్థితులు యీ ప్రపంచంలో కల్పింపబడలేదు అదువల్ల ఆమె పురుషునియొక్క యాజమాన్యం క్రిందనే యింకా కొంతకాలంవరకు వుండాలని నా ఉద్దేశం. జీవితవిషయాలను సరియైన దృష్టితో ఆలోచించని యీబాలికలయొక్క జీవితాలు నాకు యేమిన్నీ అర్థం కావడములేదు బలవంతంగా వీళ్ళకి నేర్పబడిన విద్య వీళ్ళకు యేమిన్నీ సహాయపడడము లేదుగదా! ఎవరి బాధ్యతలను వాళ్లు గుర్తించకపోతే యింక వాళ్ళకు కలిగే సౌఖ్యాలు?

స్త్రీజన్మయొక్క ముఖ్యోద్దేశాన్ని గుర్తించకుండా వీళ్ళంతా వివాహం చేసుకుంటున్నారు.

వీళ్ళు భుజాలమీద వేసుకొంటూ వున్న బాధ్యతల యొక్క భారాన్ని గుర్తింపలేనేలేదు. ప్రపంచంలోని ఉత్కృష్టాంశాలను తయారుచెయ్యడానికి తగిన ఆత్మలను సృష్టిచేసే ముఖ్యమైన బాధ్యత యీ స్త్రీలమీదవున్నది. ఈ పవిత్రకార్య నిర్వహణానికే బాలికలు, భార్యలౌతూవున్నారు. ఇటువంటి నిజాంశాలను మరచి ప్రస్తుతం స్త్రీలు సౌఖ్యాలకనీ, వస్త్రాలకనీ, తమ అందాన్ని పెంపొందించుకొనడానికనీ వివాహం చేసుకొంటూ వున్నారు.

ప్రస్తుతం మనకు (అంటే స్త్రీలకు) ఉపాధ్యాయులు నేర్పుతూవున్న విద్యయే దీనికంతటికీ కారణం. వాళ్ళు కరపిన విద్యయే మనకు పెడమార్గాలను చూపుతున్నది. నిజంగా స్త్రీకి యెటువంటివిద్య అవసరమో, యెటువంటి అభిప్రాయాలను ఆమెలో పెంపొందింప జేయాలో మొదలైనటువంటి ముఖ్యాంశాలను వాళ్ళు యెంతమాత్రమున్ను ఆలోచించడమేలేదు నలుగురితోపాటు నేనున్ను అటువంటి అనర్థదాయకమైన విద్యనే నేర్చినప్పటికీ జీవితంయొక్క ప్రధానోద్దేశం యేమిటో, ప్రకృతికిన్ని మానవహృదయానికిన్ని యెటువంటి దగ్గరసంబంధం వున్నదో మొదలైనటువంటి విషయాలను కష్టపడి స్వయంకృషివల్ల నేర్చుకొనగలిగినందుకు నన్ను నేనే అభినందించుకొనాలిసివుంది.

* * మార్చి ౧౧

నేడు డయిరీ రాయడానికి అవకాశంలేదు. మునుపటికిమల్లే ప్రస్తుతం కాలం గడపడములేదు. ప్రేమ, కష్టము-వీటితో నాకాలంఅంతా నిండిపోతూవుంది. కష్టము ప్రేమమీద, ప్రేమ కష్టముమీదా ఆధారపడివున్నాయి. అందువల్ల వొకదానినుంచి యింకొకదానికి బలంకలుగుతూవుంది.

నేనులేనిదే యింటివ్యవహారాలు సాగడములేదు. నాతల్లి ముఖంమీద వుంతేవికాసం, తీరిక అంతా యిప్పటికప్పుడే మాయమయింది. ఇంక కొన్నివారాలలో గృహయాజమాన్య భారమంతా ఆమెమీద పడుతుంది. ఇదివరలో యింటివ్యవహారాలు చక్కబెట్టడములో తరుచు తల్లిదండ్రులకు వస్తూవుండే అభిప్రాయభేదాలు మళ్ళీ బయల్దేరతాయి. అందుకోసమే అమ్మకు అంత కష్టంగావుంది. పెండ్లికోసం అనేకమైన యేర్పాటులు చెయ్యాలి. అందువల్ల నాకు రవ్వంత సావకాశమన్నా వుండడములేదు.

సాయంకాల సమయాలలోమాత్రం నేను, నాప్రేమమూర్తిన్ని వొకమూల కూచోడానికి తగిన అవకాశం కలిగించుతూ వుంటాను. అప్పుడు మాత్రం అర్థమం రెండుగంటల కాలమన్నా నిశ్చబ్దంగా గడుపుతాము. ఆనిశ్శబ్దత మాయిద్దరకు కొంత ఆనందాన్ని కలిగిస్తుంది. ఆసమయములలో ఉన్నతమైనటువంటి ప్రశాంతత మా ఆత్మలను ఆవరించివుంటుంది......అప్పుడు కొంచమైనా చప్పుడులేకుండా నాప్రేమమూర్తి వొక్కటొక్కటిగా నాచేతివ్రేళ్ళను బహు సున్నితంగా ముద్దుబెట్టుకుంటాడు. అంతేగాదు మహాభక్తితో అలా ముద్దుబెట్టుకొంటూ తనలోతాను ఆనందంతో ఉప్పొంగిపోతూవుంటాడు......అప్పుడు యిద్దరమూ వొక్కమారుగా చప్పుడులేకుండగ నే నవ్వుకుంటాము... ...ఆహా! యీ సాయంసమయ సమావేశములు! యివే నిజంగా ఆనందం కలుగజేసే ఉత్తమసమయాలు! ఈసమయాలనే సౌఖ్యం ఉపద్రంగా కలుగుతుంది.

* * మార్చి ౧౫

రెండు వారాలకుముందు నేను సంతోష సాగరంలో తేలుతూ, యీతగొట్టుతూ వున్నాను. ఆ సంతోషానికి పరిమితిలేదనే చెప్పాలి...... రెండువారాలు! ఆ సౌఖ్యదినాలు యెన్నోయేండ్ల క్రితము నాటివిలాగు నాకు కనబడుతున్నవి...... నిజంగా కొద్దిదినాలలోనే వృద్ధుడుగా అవాలంటే

అవకాశంవుంది అనిపిస్తున్నది. కత్తి మొనవలె వాడిగావుండి యేదో వొక కార్యాన్ని మంచికో చెడ్డకో రెప్పమెరుపుకాలంలో చేయగల సమస్యలు తరుచు మానవజీవితానికి కలుగుతూ వుంటాయి. ఆసమస్యలు మనలను ఆక్షణకాలంలోనున్నా ఆవరించుకుంటాయి. వాటివల్లనే మనం క్రమేణా బలహీనులమై పోతాము.

ఇప్పుడు యేమిజరిగిందో కూడా ఆలోచించలేక పోతున్నాను. ఈ భారం మోయలేక ఉక్కిరిబిక్కిరి ఔతున్నాను. నాకు యింతవరకూ వుండిన, ఆసలు, సౌఖ్యాలు సర్వమున్ను చాలాదూరంగా వుంటాయని తెలియచేసేలాగు నాకళ్ళవెంట జలజల నీళ్ళురాల్తాయి. ఈ శోక కారణమైన విషయము కొద్దిరోజులక్రితమే జరిగింది. నేను, నాప్రేమమూర్తిన్నీ నాటకానికి వెళ్ళి గృహానికితిరిగి వస్తూవున్నాము. ఆ ప్రదర్శనకాలమందు చూచినదానివల్ల మాలో వొకవిధమైనూతనోత్తేజము వుదయించింది. నాప్రేమమూర్తి ఉద్రేకపూరితంగా మాటలాడుతూవుంటే నాకు చాలా సంతోషంకలిగింది. అతని అభిప్రాయాలు నా అభిప్రాయాలు చాలావరకు వొకలాగే వున్నాయి ఆసమయంలో.......మాటాడుతూ వున్న నాప్రేమమూర్తి హటాత్తుగా వొక్కమాటుగా ఆగిపోయాడు. అతను నిర్ఘాంతపోయినట్టుగా కనుపించాడు. ఒక మగవాని భుజాలమీద తలవాల్చుకొని అంటిపెట్టుకొని నడుస్తూవున్న స్త్రీ పురుషుల జంటమాయెదట వస్తూవుంది. ఆస్త్రీ నడిమివయసు దాటివుంటుంది, కాని చిన్నతనంలో చాలా అందంగావుండేదని చూచినవాళ్ళు మొట్టమొదటనే అనుకుంటారు. మమ్మల్ని దాటి వెళ్తూవున్నసమయాన్ని నిర్భయంగా సిగ్గులేకుండా ఆమె నాప్రేమమూర్తిముఖం కేసి చూసింది; అంతేగాదు దగ్గరగా రాసుకొనిపోతూ అతనికోటు కొనలు పట్టుకొని లాగింది.

నాప్రేమమూర్తిలో కొంత కలత జనించింది. ఆసందర్భంలో మామూలున కన్నవడిగా ముందుకు అడుగులువేయ మొదలుపెట్టాడు.

ఆసమయాన్ని యేవిధమైన ఆలోచనలేకుండానే నేను అంతా గ్రహించగలిగాను. మేమిద్దరమున్ను బాధిస్తూవున్న నిశ్శబ్దంతో ముందుకు అడుగులు వేశాము.

“ఏమలావున్నావు?” అని ఆఖరుకు అడిగాను.

“నా స్నేహితునియొక్క భార్య ఆమె” అని అతడు కంగారుగా చెప్పాడు.

“ఆమెను నీవెరుగుదువా?”

“ఆ, నే నెరుగుదును”

నా ప్రశ్నలు అతనికి అంతబాగా కనబడలేదు కాని నాలోవుదయించిన ఉద్రేకాన్ని నేను అణచుకోలేక పోయాను.

“నీ వామెను ప్రేమించావా?”

“లేదు” అని కొంత చికాకుతో నాప్రేమమూర్తి సమాధాన మిచ్చాడు.

నిముష నిముషానికీ నాహృదయంలోవి సంక్షోభం యెక్కువ అవుతూవుంది.

“అలా ఐతే మీయిద్దరికి యెటువంటి పరిచయము?”

“కొంతకాలం క్రిందట నేను ఆమెయెడ స్నేహభావం వహించివున్నాను.” అంటూ నాప్రేమమూర్తి చాలా నిర్లక్ష్యంగా సమాధానం యిచ్చాడు.

నాకళ్ళు నీళ్ళతో నిండిపోయినవి. ఒక్కమారుగా అసూయ, ఆగ్రహము నన్ను ఆవేశించాయి. అతడుమాత్రము ముందురానున్న ముసురునకు యెదురుచూస్తూవున్న వానివలె శాంతంగా నిలుచున్నాడు.

ఆసమయాన్ని నామనస్సులో అప్పుడుదయించిన ఉద్దేశాలు యీతగొడుతూ వున్నాయి. నా

ప్రేమమూర్తి యొక్క గతజీవితముగురించి అడుగక పోయానుగదా అనిపించింది. ప్రేమకు సంబంధించిన ప్రథమజ్వాలవల్ల నేను యెలాగు త్వరితపడ్డానో అప్పుడు తెలుసుకొన్నాను. అతడు చాలా పవిత్రుడని నేను హృదయపూర్వకంగా నమ్మేను.

అదీగాక తాను యిదివరలో యింకొక స్త్రీని ప్రేమించి యుండలేదని అతడు నాతో చెప్పాడు. నేను అతడుచెప్పినది నిజమే అనుకొన్నాను. నా ప్రేమమూర్తి కూడా యితరులకువలె ప్రేమలేకుండా అన్యాయంగా వర్తించుతాడని యెన్నడూ అనుకోలేదు. ఆహా! ఎంత ఘోరము! ఎంత భయానకము!

ఆహా, నమ్మించినమీద యెటువంటి ఘాతుక విషయం వినడమైంది! ఇంక యీ మచ్చ నాహృదయమునుంచి తుడిచివెయ్యడమంటే అది నావల్ల కాగలపనా?

ఆతనిప్రక్క నిశ్శబ్దంగా చాలాసేపు నడుస్తూ నాలో ఉదయించిన ఉద్రేకాన్ని అణచుకోనానికని చాలా ప్రయత్నించాను. అప్పుడు సంగతి అంతా యెలాగునన్నా సరే తెలుసుకొనాలి అని నిశ్చయించుకోవలసి వచ్చింది.

నాహృదయాని కిదివొక గాయము. బాధ మహా తీవ్రంగావుంది.

---

# 20,000 ల మంది పారిపోయిన భర్తలు.

బాల్యమందు వివాహములగుటవలన ఒకరియందొకరికి అనురాగములేని కారణముననో గార్హస్థ్యధర్మము భారముగ కానుపించుటవలననో భార్యలను విడచి పారిపోవు భర్తలు యేదేశమునను ఉండుట మామూలయినది.

భారతదేశమునకూడ భార్యలను నట్టేటముంచి పారిపోవు వారెందరోకలరు. భార్య అవినీతిపథము ననుసరించియున్న కారణమున ఆ యవమానమును భరింపలేమనుచు యేరికిని చెప్పకుండ పారిపోవువారు కొందరు, సంసారమును సాగించుటకు వలయు ధనార్జనా విధానములను గలిగియుండక చుట్టును ఋణములను పెంచుకొని వాటిని తీర్పలేనికారణమున స్వార్థపరులై భార్యకేదారియు చూపకుండ పారిపోవు భర్తలుకొందరు, చిన్నతనమందు దురభ్యాసములకులోనై దేహారోగ్యముచెడి సంసార జీవనమున కెంతమాత్రమును పనికిరానిస్థితికి వచ్చి ఆవిషయము భార్యలకు తెలియునెడల అవమానమని తలంచి పారిపోవువారు కొందరు, కేవలము విషయలోలురై వ్యభిచారిణుల యెడను, తాముప్రేమగొనిన–హద్దుదప్పి గృహములువీడిన స్త్రీల

యెడను మక్కువగలిగి వారితో సుఖముగనుండుటయే జీవితాశయముగ తలంచుచు వారితో పారిపోవువారు కొందరు;-యీవిధమున అనేకమంది పురుషులు భార్యలకు తమ 'ఆచోకీ' యియ్యకుండ పారిపోవుచున్నవారు వేలకొలదిగ నీదేశమందుకూడ నున్నారు.

ఈవిధముగ గృహమును వీడి భార్యలను అవస్థలపాలుగావించుచు అన్యదేశము లనుబట్టిన ఇంగ్లాండు పురుషులసంఖ్య 20,000 లు మించియున్నదని జాన్ ఇంగ్లాండ్ అను నొక వ్యాసకర్త వ్రాయుచున్నాడు.

ఇంగ్లాండు దేశములోననే యిరువదివేలమంది స్త్రీలు భర్తలయొక్క ఆగాయిత్యపు చేష్టలఫలితముగ వైధవ్యమున కెనయగు జీవితమును గడపుచున్నారు.

భార్యలను భర్తలు విడనాడుటకు ముఖ్యకారణము ఆర్థికదురవస్థగ చాలమంది పేర్కొందురుకాని అదియంతతగిన కారణము కాజాలదు. భార్యవద్దకన్న తాను ప్రేమవలజిక్కిన యితరస్త్రీవద్ద తానాదరించు వర్తనమున్న కారణమున ఆతడు భార్యను వదలి తన ప్రియురాలితో యితర దేశములకు పారిపోయి వైవాహిక జీవితమును గడపుచున్నాడు. ఈయంశమును ఋజువుచేయుటకు అనేక ఆధారములుగలవు.

ఉత్తర ఇంగ్లాండునందలి ఒకనగరమున నివశించుచుండిన ధనికుడగు నొక వర్తకుడు అంతర్థానమాయెను. ఆతనికి యేవిధమగు ఆర్థికదురవస్థలుగాని లేవు. ఆతని కెట్టి కష్టములును లేవు. ఆతడూరువిడచి పారిపోవుట కెట్టి కారణములుగాని కానుపించలేదు. ఆతడు గ్రామమును విడచునప్పుడు పదివేల పౌనులను తీసికొని పోయినట్లు చెప్పబడియున్నది. పదివత్సరములవరకును ఆతడేమాయెనో యెవ్వరికిని తెలియదాయెను.

భర్త యేమాయెనో తెలియనికారణమున ఆతనిభార్యను వితంతువని ఆ యిరుగుపొరుగు వారనుచుండిరి. పదనొకండవ వత్సరమున ఆ 'వితంతువు' మరల వివాహముగావించుకొని సంతోషముగ కాలముగడపుటకు ఫ్రాంసుదేశమందలి ఒక నగరమునకేగి నగరబాహ్య భాగమునన్ను నొక హోటలునందు తన నూతన భర్తతో బసచేసెను. చిన్నగడ్డముతోనున్న ఆహోటలు అధికారి ఆమెకు

పరిచయస్తునికివలె కానుపించెను. ఎంతయాలోచించినను ఆమెకు తోచలేదు. ఆతనిని అనేకవిధముల ప్రశ్నించి కడకాతడు తన ప్రథమ భర్తగ గురుతించెను. ఆతడొక ఫ్రెంచియువతిని ప్రేమించి ఆమెతో యీ దేశమునకు వచ్చి వివాహమాడి యీ హోటలును స్థాపించెనని తెలిసినది.

ఇట్టిదే యింకొకవిషయము గలదు. భర్తపోయి యిరువదియారు వత్సరములాయెను. ఆతడు మరణించెనని తలంపబడెను. ఆమె యింకొకని వివాహమాడి గార్హస్థ్యజీవనమునకు గడంగెను. ద్వితీయభర్తతో కొంతకాలము కాపురముండిన యనంతరము తనకు భరణము కావలయునని ఆమె న్యాయస్థానమున ఫిర్యాదు చేసెను. ఆమెయొక్క ప్రథమభర్త ఆస్ట్రేలియానగరమున సజీవుడై యున్నాడుగాన భరణము చెల్లింపవలసిన యవసరము తనకులేదని ఆతడు న్యాయస్థానమున తెలిపెను. అనంతర మావిషయము నిజమని తేలినది.

యుద్ధానంతరము అనేక మందిపురుషులు తమభార్యలనుండి విముక్తులగుటకుగాను అనేక కృత్రిమపద్ధతులను అనుసరించిరి. కొందరు యుద్ధమందు మరణించినయట్లుగ పట్టీలందు వ్రాయించుకొని మారుపేరులతో మరల నూతన గార్హస్థ్యజీవనములను సాగింప మొదలుపెట్టిరి. కొందరు స్వదేశములను వీడి యితర దేశములకు పారిపోయి అట కొన్నినెలలు జీవించి పేరులను మార్చుకొని క్రొత్తపరిచయములను వివాహమాడి కాపురముల నేర్పంచుకొనిరి.

తమ్ము నమ్మియుండిన భార్యలను యీ విధమున మోసగించు పురుషులకు నిజముగ సౌఖ్యమబ్బునాయనునది యొకప్రశ్నగ జాన్ ఇంగ్లాండ్ వ్రాయుచున్నాడు. ఒకరినొకరు ప్రేమించుకొనిన యనంతరము కేవలము ధనమునకై, కామమునకై ప్రథమభార్యలను విడనాడి యితరులతో పారిపోవువారలకు సౌఖ్యమనునది యుండదని సులభముగ ఋజువుచేయవచ్చును. ఒకస్త్రీతో తృప్తిపడి మధ్య అయిష్టతను పెంపొందించుకొని మరల యింకొకస్త్రీకై వెతకినవాడు త్వరలో ఆమెతోకూడ విరక్తినొందుట నిక్కము.

# ముగ్గులు.

(శ్రీమతి వి. ఆర్. సరస్వతి.)

పూర్వకాలమున మన భారత రమణీమణులు అనేకవిధములయిన ముగ్గులు నేర్చుకొని యుండెడివారు. ఏపండుగ పర్వములకును ఇండ్లుకడిగి ముగ్గులు చిత్రవిచిత్రములుగా వేయుచుండెడివారు. అప్పుడప్పుడు మనవారనేకులు దానిని బాసచేయుట మానివేసిరి. అట్లని పూర్తిగా మానిరనికాదు. ఇప్పటికిని ప్రతిహిందువుల గృహములయందును ఉదయము, సాయంత్రము వీధులలో నీళ్లుజల్లి ముగ్గులుపెట్టు అలవాటున్నది. అయినప్పటికి పూర్వమున్నంత ఎక్కువలేదు. పూర్వము ఒకపండుగవచ్చుచున్నదంటే ఒకవారము ముందునుండి ఇండ్లగోడలకు పట్లుకొట్టించుట, గుమ్మములకు పసుపుకుంకుమములు పెట్టుట, తోరణములుకట్టుట మొదలయినవి చేయుచుండెడివారు. ప్రతిఇంటిలోని కుమారికలకు ఈపనులు మిక్కిలి ఉత్సాహమును గలిగించి ఒకరితో నొకరు పోటీలువేసుకొని చేయుచుండెడివారు. ఇప్పటి బాలికలు వీధిలోవెళ్లి ముగ్గులుపెట్టుట అవమానకరమని ఎంచెదరు.

ఇప్పటిబాలికలు పండుగలువచ్చినయెడల ఒకనెల క్రిందటనుండియు వారికన్నవారిని నాకు బొంబాయిసిల్కు చీరెగావలెనని కొందరు, నాకు జపాను సిల్కునియు, నాకు కాంచీపురము చీరెయును తెమ్మని బాధించుచుందురు. ఇంక భక్ష్యములనుగురించి నాకు మైసూరుపాకు ఇష్టము అదియే చేయవలయునని కొందరు నాకు బూరెలు, నాకు ఒబ్బట్లు అనికొందరు ఇట్లు భక్ష్యములను గురించియు వాదించువారేగాని ఒకరైనను ముగ్గులవిషయమై శ్రద్ధవహించరు. ఏదో అలవాటుచేత మామూలుగా పనిమనిషిచేత వీధిలో రెండుగీతలు గీయించెదరు. వారు తమ ఇంటిలో పండుగచేయవలయునని మరింత తొందరగ దినముకన్న అర్ధ్వానముగా ముగ్గులను పెట్టిపోయెదరు. బాలికలు ఈ పనులయందు శ్రద్ధ వహింపవలయును. పూర్వము మన అవ్వలకాలములలో ఎంతయో చక్కని ముగ్గులు పెట్టుచుండెడివారు. వారిచేతనైన నాగరికమైన పనులు మనచేతగాదనియే చెప్పవలెను. ముగ్గులుపెట్టుట బాగుగ అలవడినయెడల అనేకవిధములయిన అతలు, మొదలైనవి చీరెలకు, రవికలకు, కుట్టవచ్చును. ముగ్గుకలవడినవారు డ్రాయింగు బాగుగ లిఖియింపగలరు. డ్రాయింగు బాగుగ అలవడినవారు కుట్టుపని బాగుగచేయగలరు. గావున మన భారత బాలికామణులు తప్పక ముగ్గులయందు శ్రద్ధవహించి మనపూర్వ పుటాచారమును వదలక ఇండ్లకు లక్ష్మీకళ తెచ్చిపెట్టుదురుగాక యని కోరుచున్నాను.

# మా వూరిలో వీధినాటకము.

ప్రతి గ్రామంలోనూ పూర్వం వీధినాటకాలు అధమం రెండేసిమాసాలకు ఒకతూరివంతునన్నా సాగుతూవుండేవి. అవి యిప్పుడు అపరూపమయాయి. ఐనా వీధినాటకాలు వేశేవాళ్ళు యింకా కొన్నికొన్ని గ్రామాలకు ఏడాదికి ఒక్కమారు వచ్చి యేవో కొన్నినాటకాలు ఆడి వెళ్తూవుండే రివాజువుంది.

ఆనాడు వీధినాటకం. మునసబుయింట్లో రంగుదుప్పటి తెరగా పట్టుకున్నారు యిద్దరు. తెరవెనకాతర ఒకగంటసేపు అట్టహాసం గోల్‌మాల్ చెలరేగాక ముందుగా "వెడలె గజాననుడు వెడలె!" అనుకొంటూ ఏనుగ తలకాయవంటి టోపీ తగిలించుకొని హాస్యగాడు తెరనొక ప్రక్కకు తోసుకుంటూ గుగ్గిలవుమంటల వెనుకనుండివచ్చాడు. అతడువచ్చి విఘ్నేశ్వర ప్రార్థనచేసి ఆతరవాత అక్కడే ఆ ఏనుగతలకాయ ఒకప్రక్క బెట్టి హాస్యగాడై యింక ఆవూరిలో పెద్దపెద్దవాళ్ళ పేర్లంతా చెపుతూ 'గారెలు బూరెలతో కమ్మని ఆవు నెయ్యివేసి భోజనంపెట్టిన ఫలానిఇంటి యజమానులు దివ్యసుందర విగ్రహులు వచ్చారాఅంటూ, మన కథానాయిక రామామణి సత్యభామవేషంచూచి మహాసంతోషించి పట్టుచీరా, జాకెట్టు, బంగారు మెడల్సుదయచేసిన సూరయ్యబాబుగారు వచ్చారాఅంటూ కొంతవివరాలడిగి ప్రక్కనున్నవాళ్ళవల్ల సమాధానాలుపొంది లోపలికివెళ్ళాడు.



"వెడలె గజాననుడు వెడలె"

ఇంక కథప్రారంభం. తెరముందు గుగ్గిలముమంటలు ఎగసిపోతూవున్నాయి. అది సారంగధర నాటకం కదూ, మొదట రాజరాజనరేంద్రుడు మద్దెళ్ళు బ్రద్దలౌతూ వుండగా, తాళాలు భూనభోంతరాళాలను భేదిస్తూవుండగా, హార్మోనీ రుయ్‌రుయ్‌మని

ప్రమోగుతూవుండగా రాజరాజనరేంద్రుడు బయటబడ్డాడు. తెరనుండి బయటకు వచ్చీరావడముతోనే చేతిలోవున్న పీపా రేకు పట్టాకత్తులు త్రిప్పుకొంటూ,

''వెడాలె రారాజనరేంద్రుడు వెడలె।
కుడియెడమను డాల్ కత్తులు మెరయగ।
వెడాలె రారాజనరేంద్రుడు వెడలె''॥

అని తనకుతానే చెప్పుకొంటూ కాళ్ళకు కట్టుకున్న గజ్జల చప్పుడుతో తెయ్యిమని ఆరంగస్థలాన్ని దున్నేసరికి కాళ్ళు పీకాయి.



''వెడాలె రారాజనరేంద్రుడు''

ఈ రాజరాజ నరేంద్రులవారికి పాలు నీళ్ళు వేషంవేసినప్పుడు పనికిరావు, అందువల్ల అప్పటపు సారాచుక్క యింత కావలసివచ్చింది. సరే ఆ యావరణలో వెనుక విరిగిన కుర్చీ సింహాసంగా తలచి ఆ మహారాజులుంగారు కూచోగా సారాసేవించి తాపీగా పాడడం ఆరంభించారు. కొంతసేపయాక లోపలికివెళ్ళి కూచున్నారు.



తరవాత రత్నాంగి వేషంవేసే ఆవిడ యేమందో తెలియదు. ఆవిడ ఒప్పచెప్పవలసిన పాఠాన్ని హాస్యగాడే యేకరువు పెట్టాడు. ఆతరవాత వన్నెచిన్నెల చిత్రాంగి బయటకు వచ్చిందనగానే రాజరాజ నరేంద్రుడు మద్దెల స్వయంగా వాయించడము మొదలుపెట్టాడు. ''రాణి వెడలె రవితేజము వెడలగ'' అంటూ చిత్రాంగి తనకుతాను సభికులకు యెరిగించుకొంది. ఇంక హాస్యగాడు ఆమె వెంట్రుకలు మొదలుకొని కాలివ్రేళ్ళవరకూ గల ప్రతి అవయవాన్ని వర్ణిస్తూ పాటలు పాడుతూ



వచ్చాడు. చిత్రాంగి అతనితోకలసి చివర చరణమందుకొని పాడుతూవుండేది.



తెల్లవార మూడుగంటలయింది. వీధి నాటకకథ మూడున్నరవంతులు ముగిసింది. కథనలావుంచి రాజరాజనరేంద్రుడు నోటిలోవున్న చుట్టతీసి ఒక ప్రక్క బెట్టి ముందుకువచ్చి హాస్యగాడు పళ్ళెంపట్టుకురాగా డబ్బువసూలుకోసం బయల్దేరాడు. చిత్రాంగి ప్రాతచీరల కోసం వేషంతోనే వీధులవెంట బయల్దేరింది. ఇదంతా ముగిసినతరవాత పావు తక్కువ ఆరుగంటలకు నాటకము ముగిసింది.

---o---

# దేశదిమ్మరి.

ఇండియా ప్రభుత్వం 20000 లాటీలు కావాలని టెండర్లుకై ప్రకటనచేసినట్టుగా "హిందూ'' విలేఖరి ప్రకటించాడు. అదీగాక యిన్నిలాటీలూ ఒక్క వంగరాష్ట్రానికే అనికూడా అంటాడా విలేఖరి.

వంగరాష్ట్రీయులు బ్రిటిషువస్తు బహిష్కారమునకై బరహన్‌పురంలో తీర్మానించారుకదూ అందుకోసమేమో! ఎవరికి యేంతెలుసు!

* * *

లాఠీలు అనేమాట చూచాక డిశెంబరు 3-వ తేదీ బొంబాయి క్రానికిల్ పుటలు తిరుగవేస్తుంటే ట్రైఫిల్సు (Trifles) అనే శీర్షికక్రింద యీ క్రిందివిషయం కనబడింది. పై విషయానికి దీనికి సంబంధంలేకపోయినా నాకెంచేతనో గాని నవ్వు వచ్చింది. అందులోవున్న రెండువాక్యాలు యిక్కడ తర్జుమాచేసి వ్రాస్తా.

''బొంబాయి శాసనసభయొక్క మొన్నటి ప్రథమదిన కార్యక్రమాసమయమున ఒక రసవంతమగు విషయము జరిగినది. క్రొత్త శాసనసభ్యుడొకడు చేతికర్రతోసహావచ్చి శాసనసభాస్థానము నలంకరించుటను గాంచి ''ఈసభలోనికి గౌరవసభ్యులు చేతికర్రలతో రాకూడదని తెలియజేయవలసి వచ్చినందుల కెంతయు చింతిల్లుచున్నాను'' అని అధ్యక్షులు తెలిపిరి. గౌరవసభ్యుడు చట్టగ

బయటకేగి చేతికఱ్ఱను బయటవిడచి తిరిగివచ్చి తమస్థానమున కూరుచుండిరని చెప్పబడినది.

* * *

ఇది చదివినమీఁద మన రాష్ట్రీయ శాసనసభలో జరిగిన ఒక చక్కనివిషయం జ్ఞాపకానికి వస్తుంది. ప్రస్తుతం సాగుతూవున్న రాష్ట్రీయ శాసనసభలోనికి మొదటసారి వెళ్ళినప్పుడు గానాల రామమూర్తిగారు ఉపన్యాసాన్ని చదవడానికి కఱ్ఱబట్టుకొని లేచి నిలబడ్డారు. రామమూర్తిగారి చేతికఱ్ఱనుచూచి ఒక గౌరవ సభ్యుడు "ఆచేతిలోని లాఠీయేమిటి? అన్నాడు హాస్యంగా" సభికులంతా నవ్వారు.

... ... ...

గానాల రామమూర్తిగారికి చేతికఱ్ఱలేకుండా మాటాడే అలవాటులేదు. ఎక్కడన్నా సభల్లో మాటాడడానికి పిలిస్తే రామమూర్తిగారు హడావడిగా లేచి -తనదగ్గర చేతికఱ్ఱవుండదు,అందువల్ల హడావడిగా చుట్టుప్రక్కలనున్న వాళ్ళనిచూచి ఎవరిచేతులోనన్నా గొడుగో కఱ్ఱోవుంటే దాన్నిలాక్కొని వేదికకెక్కి అధ్యక్షా అని ప్రారంభిస్తారు.

* * *

"నాసిక కారణంగా మేయొకన్యకళ్ళు మళ్ళీ యిండియావైపు తిరుగనియ్యకండి" అంటూ గుంటూరులో ఉపన్యసిస్తూ సనాతన ధర్మవైదిక మహాసభాధ్యక్షులు కాశీ కృష్ణమాచార్యులుగారు చెప్పారట!

ఆతరవాత ఒకవింత అభిప్రాయాన్ని యింకా వెళ్ళబుచ్చారు యీ విశారదులు! సత్యాగ్రహము న్యాయసంరక్షణముకోసం యేర్పడింది కాబట్టి నాసికలోని రామగుడం అంటరానివాళ్ళకు చాలాకాలంనుండి దూరంగావుంది కాబట్టి ఆసత్యాని కెదురుగా యెవ్వరూ పోరాడకూడదని ఆయన అన్నారు.

బలే! మహాబాగావుంది యీయన సనాతన వైదికధర్మం! ప్రకృతి సిద్ధమయిన పవిత్ర రామగుండం ప్రజలసొమ్ము! ఆ న్యాయాన్ని సత్యాన్ని మరుగుపరచి రామగుండంలో "అంటరానివాళ్ళు" మునగరాదనే రివాజుతెచ్చి ఆతప్పునే అలాగు సాగించడానికి పూనుకోనడముకన్న అన్యాయం యింకొకటివుందా? మనదగ్గర యింత కుళ్లుపెట్టుకొని అది యితరులకు కనబడకుండా చేసుకోనడానికి జాగ్రతపడేదానికన్నా మనదగ్గర కుళ్లులేకుండా చేసికోనడమే వుత్తమమని వీరెందుకు తలవరో!

—అగ్నిహోత్రుడు.

# ఇంద్రవర్మయొక్క తామ్రఫలకము.

(శ్రీ లక్ష్మీనారాయణ హరిచందన జగద్దేవ రాజాబహద్దరు.)

ఈ తామ్రఫలకగుచ్ఛము 1925-వ సం॥ మున (పూర్వము దీనికి బానామాళి నగరమని పేరు. అప్పటిలో ఆచోట సంతజరుగుచుండుటచే సంత బానామాళి అని పేరువచ్చినది. ఆపేరు కాలక్రమమున అపభ్రంశమై (సంతబొమ్మాళిలో నొకనివద్ద నుండి సంగ్రహించితిమి. ఈగుచ్ఛమందు మూడు తామ్రఫలకము లొక రాగికడియమునం దమర్చబడి ఆకడియముయొక్క అతుకుచోట నొక ముద్ర వేయబడినది. ఆముద్రయందు గంగవంశీయకర్మన్ శాఖరాజులయొక్క రాజముద్రయగు వృషభము గలదు. ఈఫలకములలో మొదటిఫలకముయొక్క రెండవప్రక్కనుండి మూడవ ఫలకముయొక్క మొదటిప్రక్క చివరవరకు ఒకొక్కక్క ప్రక్కకు 6 పంక్తులుచొప్పున యీ శాసనము చోదితమై యున్నది. ఈఅక్షరములు బ్రాహ్మీలిపి సంస్కృత భాషయందు స్పష్టముగా భోదింపబడియున్నవి. అక్షరము లెచ్చటను యిప్పటివరకు చెడలేదు. యీశాసనమందు మొదటిఫలకముయొక్క మొదటి ప్రక్కను మూడవ ఫలకముయొక్క రెండవ ప్రక్కను అక్షరములు లేకుండుటవలన యీశాసనమును పుస్తకమునకు అట్టలువలె సంరక్షించుచున్నవి. యీ ఫలకములయొక్క పొడవు అం. 6-8 లు, వెడల్పు అం 2-3 లు గలదు. ఈ శాసనమందుగల దానము నొసంగినవారు సకల కళింగ రాజ్యాధిపతియును, మహావీరుడును, అనేకయుద్ధములు జయించినవాడును, గంగవంశోద్భవుడును, మహేంద్రాచల శిఖరప్రతిష్ఠిత గోకర్ణేశ్వర భక్తుడునునగు మహారాజు ఇంద్రవర్మ కోష్టుకవర్తిని ప్రదేశమున హరిభట్టగ్రామమునగల కొంతభూమిని భగవాన్ రామేశ్వర భట్టారస్వామివారికి ఆచంద్రార్కము అగ్రహారముగా తన మాతాపితృ ఆత్మపుణ్యాభి వృద్ధినిమిత్తం. తన 87-వ ప్రవర్ధమాన విజయరాజ్య సంవత్సరమందు జ్యేష్ఠ 10 నాడు యిచ్చెను. సదరు భూమికి చెర్వులు, చెట్లు రాళ్ళు పుట్టలు రాజమార్గము హద్దులుగానున్నవి.

ఈ శాసనమందు కూడా గంగవంశీయులు యితర తామ్రఫలకములువలె పైనివ్రాసిన హద్దుల తరువాత వ్యాసగీతయొక్క 2 శ్లోకములుగలవు.

ఈ శాసనము రాజశింహునిచే వ్రాయబడి భానుచంద్రుని పుత్రుడగు వినయచంద్రునివలన భోదింపబడినది.

ఈ ఇంద్రవర్మ యిదివరకు మేము ప్రకటించిన దానార్ణవుని కుమారుడగు ఇంద్రవర్మకంటే పూర్వుడని చెప్పవచ్చును. కారణమేమన, ఇంద్రవర్మయొక్క విజయరాజ్య సంవత్సరములు సంఖ్య దానార్ణవుని పుత్రుడగు యింద్రవర్మ విజయరాజ్య సంవత్సర సంఖ్యకంటె పూర్వపుది.

లిపియొక్క పాఠము:—

(మొదటి ఫలకముయొక్క రెండవప్రక్క.)

(౧) ఓం స్వస్తి సర్వర్త్న సుఖరమణీయా ద్విజయకళింగ నగరాత్సకళభువననిమా⊨ (౨) కైకసూత్రధారశ్య భగవతో గోకర్ణస్వామి నశ్చరణ కమళయుగళప్రణా (3) మారవగళిత కళంకో వినయనయ సంపదామాధారః స్వామి ధారా (౪) పరిస్పందాద్విగత సకళ కళింగాధి రాజ్యశ్చ తురదధితరంగ మేఖళా (౫) వనీతలప్ర

ధిత తమాలయశ్యాః అనేక సమరసంక్షేప జనిత జయశ్య (౬) భోగాంగమళికుల ప్రతిష్ఠ ప్రతాపాదిశయనా మితసమస్త సామంతచూడా.

(రెండవ ఫలకముయొక్క మొదటిప్రక్క)

(౭) మణి ప్రభామంజరి పుంజరంజితచరణో మాతాపితృపాదానుధ్యాతః పరమ మా (౮) హేశ్వరః శ్రీ మహారాజేంద్రవర్మా క్రోష్టుకవర్త మానాంహారిభట గ్రామేసర్వస (౯) మవేతాన్ కుటుంబినస్సమా జ్ఞాపయతివిదిత వృస్తువోజధాస్మాభిరస్మి (౧౦) న్గ్రామేహాళవ్యయశ్య భూశ్చ దత్తయవా భగవతో రామేశ్వర భట్టారక (౧౧) స్యవళిచరుసత్త ప్రవర్తనాయఖండ స్ఫుటితసంస్కారకరణాయ చదత్తప (౧౨) వాయాచహళశ్య భూరస్సైవ సర్వ్వకారేః పరహృత్యా చంద్రార్క ప్రతిష్ఠ.

(రెండవ ఫలకముయొక్క రెండవప్రక్క)

(౧౩) దేవాగ్రహారం కృత్వామాతాపిత్రో రాత్మనశ్చ పుణ్యాభివృద్ధియే తలవరదేవ (౧౪) భోగికేన ప్రతిబోధితై స్సంప్రదత్తా తద్దినిత్వాన కేన చిత్పరిబా ధాకార్జతి (౧౫) హారిభటక్షేత్రశ్యాచ సీమాలింగాని ఉత్తరేణక్షత్రియ తటాక పరివాహః (౧౬) పూర్వేణార్జున వృక్షస్తతో వాల్మీక పంజ్తుస్థితక్షేత్ర మాపాషాణ పుట్టాపంక్తి (౧౭) తతోనింబవృక్షః దక్షిణే నాపిత త్తటాక పరివాహరావ పశ్చిమేనకూప స్తతః (౧౮) యమలకార్జున వృక్షేతతో రాజమార్గశ్చేతి భవిష్యద్రాజభిశ్చాయాం.

(మూడవ ఫలకముయొక్క మొదటిప్రక్క)

(౧౯) ధర్మోన్యుపళ్యస్త థాచవ్యాసగీతాం శ్లోకానుదాహరంతి బహుభిర్వ్యళ సుధాదత్త (౨౦) బహుభిశ్చాను పాళితాజశ్యజశ్య జదాభూమి తశ్య తశ్య తదాఫలం, స్వదత్తాం (౨౧) పరదత్తాంవాజత్నాద్రాక్ష్య జుధిష్ఠిర మహీంమహీ మత్తాంశ్రేష్ట దానాచ్ఛేయోను పాళనం (౨౨) షష్ఠింవర్ష సహస్రాణి మోదతేది విభూమితః ఆక్షేప్తాచానుమంతాచతాన్యేవ (౨౩) నరకేవశేరతి, ప్రబర్ధమాన విజయరాజ్య సంవత్సరః ౮౪ జ్యేష్ఠ దివస ౧౦ (౨౪) యిదం వినయచంద్రేణ భానుచంద్రశ్య నూనునా శాసనం రాజసింహ్వాశ్య లిఖితంస్త పునజయ॥

ద్వితీయ వత్సర విజయప్రయాణము.

ఆనందబోధిని ఆంధ్రగృహములందలి బాలురుమొదలుకొని వృద్ధులవరకును చదివి ఆనందించుటకు తగిన హంశములతో చిత్రములతో ప్రతి ఆంగ్లమాసారంభమునను వెలువడుచున్నది. ఆయా గృహములందలి ప్రతివారును విరామ సమయములయందీ యుత్తమ పత్రికను చదువుచు సంతసించుచున్నారు. సూక్ష్మమార్గముల ననుసరించి సుబోధలనుగావించు యీ ఆనందబోధిని మీయొక్కయు మీ మిత్రులయొక్కయు సహాయమును గోరుచున్నది. పత్రికాబివృద్ధి ఉదారులగు మీమీద నాధారపడియున్నది. వెంటనే చందాదారులై విద్యుక్తధర్మమును నిర్వహింపుడు.

టెలిగ్రాఫ్ అడ్రస్. "ఆనందబోధిని" మదరాసు. | టెలిఫోను నెంబరు. 3005 | పోస్టుబాక్సు నెంబరు. 167

కార్యాలయము :—లాయర్ చిన్నతంబి మొదలివీధి, సౌకార్పేట్, మదరాసు.

# ఆనందబోధిని.

## ప్రతి మాసారంభమున వెలువడు సచిత్ర పత్రిక.

సంవత్సర చందా 1-రూపాయ మాత్రమే.

ఈ పెద్ద పత్రిక సంవత్సర చందా 1 రూపాయి. సింగపూర్ పెనాంగ్, మలేయా ప్రాంతము లందుండు వారు సం॥ చందా రు 1-4-0 చెల్లించ వలయును.

ఏడాదిమధ్య చందాదారులుగ చేరువారికి వెనుకటి సంచికలన్నియుకూడ పంప బడును. అట్లు సంవత్సరము మొదటినుండి పన్నెండు సంచికలు అందజేయబడును.

